నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 12 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 20



## వరంగల్ ,హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ల అధ్యక్షులుగా వలుస సుధీర్,పులి సత్యనారాయణ




3 లో



# ఉద్యోగ కల్పనలో తెలంగాణ నెంబర్ 1

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్: ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్ గా తెలంగాణ నిలిచిందని రాష్ట్ర దేవాదాయ , అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఏంకే నాయుడు కన్వెన్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా ను మంత్రి సీతక్క తో కలిసి మంత్రి కొండా సురేఖ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళా లో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రులు కొండా సురేఖ, సీతక్క, కలెక్టర్ లు పరిశీలించారు. తొలిత 17 మంది నర్సింగ్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మంత్రులు, కలెక్టర్ లు నియామక పత్రాలు మిగతా 2లో..



తెలంగాణ రైజింగ్ ఇక ఆగదు

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 59 వేల ఉద్యోగాలను భర్తీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

మంత్రి కొండా సురేఖ

రాబోయే కాలం వరంగల్ జిల్లా కు స్వర్ణ యుగం

రాష్ట్ర వ్యాప్తంగా 14 వేల అంగన్ వాడీ ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం :మంత్రి సీతక్క

మెగా జాబ్ మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మంత్రులు

జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్

మావోయిస్టులకు ములుగు ఏజెన్సీలో ఎదురు దెబ్బ

## జిల్లా ఎస్పీ ఎదుట 22 మంది మావోయిస్టుల లొంగుబాటు

ముగ్గురు అసిస్టెంట్ కమాండర్లు, పార్టీ సభ్యులు

18 మంది ఆర్టీసీ కమిటీ సభ్యులు లొంగుబాటు

కోరుకున్న ఊరు మిన్న.. మన ఊరికి తిరిగి రండి ప్రచారానికి స్పందన

అజ్ఞాతవాసం విడిచి లొంగిపోవాలని ఎస్పీ శబరిష్ పిలుపు



5 లో



8 లో

మహిళ ఆర్థిక అభివృద్ధియే

## ప్రభుత్వ ధ్యేయం

దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పథకం

ఆధ్యాత్మిక, పర్యటక అభివృద్ధి ప్రాంతంగా శ్రీగుంజేడు ముసలమ్మ దేవాలయం

స్త్రీ, శిశు, గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

మంత్రి, ధనసరి అనసూయ సీతక్క

అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి

## జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



5 లో

## కాంగ్రెస్ అంటేనే మోసం

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ మళ్లీ దగా

నాడు తెలంగాణ అభివృద్ధికి చిరునామా



5లో..

# ఉద్యోగ కల్పనలో తెలంగాణ నెంబర్ వన్

మొదటి పేజీ తరువాయి..

అందచేశారు ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజా ప్రభ త్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్ష తో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుంద న్నారు. తమ ప్రభుత్వం ప్రభత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2 లక్షల ఉద్యోగాలను కల్పించాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్లుతున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే తెలంగాణ కు దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబ డులు వచ్చాయని తెలిపారు. తెలంగాణ రైజింగ్ ఇక ఆగదన్నారు. ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్ గా మనం నిలిచామని తెలిపారు. నిరుద్యోగ బాధలను గుర్తించే తెలంగాణ రాష్ట్ర ప్రభత్వం ఏర్పడిన ఏడాదిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 59 వేల వివిధ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు. ఒకే ఏడాది లోఇన్ని ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రజా ప్రభు త్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాల ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగం లోనూ ఉద్యోగ అవకాశాలను కల్పిం





చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 65 కి పైగా వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీ యమన్నారు. కంపెనీ ప్రతినిధులు మానవత దృక్పథం తో నిరుద్యోగ అభ్యర్థులకు అవసరం మేరకు శిక్షణ అందచేసి ఉద్యోగాలు ఇవ్వాలని తెలిపారు. నిరుద్యోగ సమస్య ను పారద్రోలడానికి ఇలాంటి జాబ్ మేళాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. వరంగల్ జిల్లా లో ప్రాధాన్య క్రమంలో నియోజకవర్గాల వారిగా జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇప్పటికే పరకాల, భూపాలపల్లి నియోజ కవర్గాల్లో జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం జరిగిందని మంతి కొండా సురేఖ తెలిపారు.



రాబోయే కాలం వరంగల్ జిల్లా కు స్వర్ణ యుగం: మంత్రి సీతక్క

రాబోయేకాలం వరంగల్ జిల్లాకు స్వర్ణయుగం అని సుదీర్ఘ కాలం పెండింగ్ లో ఉన్న మామునూరు ఎయిర్ పోర్ట్ జిల్లా కు రావడం ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల సమిష్టి కృషికి నిదర్శనమని తెలిపారు. రాబోయే కాలంలో వరంగల్ నగరానికి పెద్ద ఎత్తున అభివృద్ధి జరగాలని హైదరాబాద్ తరువాత రెండవ పెద్ద నగరంగా వరంగల్ ఉండాలనేదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష అని అన్నారు. వరంగల్ పట్టణాన్ని అభివృద్ధిపయనిం చుటకు ముఖ్యమంత్రి వేల కోట్ల రూపాయాలను కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించడం చరిత్రాత్మకమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, టాస్క్ సిఈఓ రెడ్డి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, పోశాల పద్మ , కావేటి కవిత, బైరబోయిన ఉమా , బాల్నే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జమా మసీదులో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్ఐ



గోవిందరావుపేట, ఏప్రిల్ 11 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని పసర గ్రామంలో శుక్రవారం పసర ఎస్సై అచ్చ కమలాకర్ గ్రామంలోని జమా మసీదులో సీసీ కెమెరాలను ప్రారంభించారు. జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశానుసారం పసర ఎస్సై అచ్చ కమలాకర్ సూచన మేరకు మసీదులో గ్రామానికి చెందిన జాకీర్ హుస్సేన్, మునీర్ భాష, ఆశ్రఫ్ అలీ తోపాటు మరికొందరు కలిసి మసీదులో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల అనుమానాస్పద వ్యక్తుల కదలికలు గుర్తించడం తేలిక అవుతుందని అన్నారు. వ్యాపారస్తులు, గ్రామస్తులు, ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సూచించారు.



### మావోయిస్టులకు ములుగు ఏజెన్సీలో ఎదురు దెబ్బ

## జిల్లా ఎస్పీ ఎదుట 22 మంది మావోయిస్టుల లొంగుబాటు

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 11 (మేజర్ న్యూస్): జిల్లాలోని ఏజెన్సీలో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురు దెబ్బ తగిలింది. ఓవైపు ఎన్కౌంటర్లో పదుల సంఖ్యలో మావోయిస్టు మృతి చెందుతుండగా మరోవైపు అజ్ఞాతం విడి మావోయిస్టు లొంగిపోతున్నారు. పోరు కన్నా.. ఊరు మిన్న మన ఊరికి తిరిగి రండి వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టిన పోలీస్ శాఖ ఆ దిశగా ములుగు జిల్లాలో విజయం సాధించినట్లు అయింది. శుక్రవారం ప్రభుత్వ నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 22 మంది మావోయిస్టు సభ్యులు, ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఎదుట లొంగిపోవడం జరిగింది. తెలంగాణ పోలీస్ శాఖ ఆద్వర్యంలో ములుగు జిల్లా పోలీసులు, సిఆర్పిఎఫ్ 39 బెటాలి యన్ అదికారుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం నిర్వహిస్తున్నటువంటి పోరుకన్నా ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి కార్యక్రమం ద్వారా ములుగు జిల్లాలో లొంగిపోయినటువంటి మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని వివిధ హోదాలో పనిచేయుచున్న 22 మంది నిషేదిత సిపిఐ మావోయిస్టులు అనగా ఏసీఎం-03, పార్టీ సభ్యుడు - 01, ఆర్.పి.సి కమిటీకి చెందిన 18 మంది మొత్తం 22 మంది శుక్రవారం ములుగు ఎస్పీ ముందు లొంగిపోవడం జరిగింది. ఈ సందర్భంగా లొంగిపోయిన వారి వివరాలు ఎస్పీ వెల్లడించారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం యకన్నగూడెం గ్రామానికి చెందిన మడవి మాస, ఏసీఎం (పిపిసిఎం) హోదాలో బెటాలియన్ నందు పనిచేస్తున్నాడు. ఇతను 2010 సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో చేరి బెటాలియన్ కమాండర్ ఇడుమా ఆద్వర్యంలో పనిచేస్తూ పలు హింసాత్మక ఘటనలలో పాల్గొనడం జరిగింది. ఇతను 2013 సంవత్సరంలో పార్టీ సభ్యుడు హోదా నుండి ఏసీఎంగా ప్రమోషన్ పొందినాడు. ఇతను మార్చి 2017 లో బెజ్జి పోలీస్ స్టేషన్ పరిదిలో కొత్త చెరువు అంబుష్ ఘటనలో 12 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించన సంఘటనలో, అదే సంవత్సరం ఏప్రిల్ నెలలో బుర్కపాల్ గ్రామం వద్ద రోడ్డు పనుల రక్షణ కోసం వచ్చినటువంటి సీఆర్పీఎఫ్ పోలీసులపై దాడి చేసి 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించన ఘటనలో ఏప్రిల్ 2021 సంవత్సరంలో టేకులగుర్మా గ్రామం వద్ధ పోలీసులపై చేసిన దాడిలో డిఆర్ జి, సిఆర్ ఎఫ్ జవాన్లు 24 మంది మరణించిన ఘటనలలో పాల్గొనడం జరిగింది. చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మల్లంపేట గ్రామానికి చెందిన ముచ్చకి జోగా రామ్ అలియాస్ జోగా పామెడ్ ఏరియా కమిటీలో ఏసీఎం హోదాలో పని చేస్తున్నాడు. ఇతనికి పార్టీ సభ్యుడు నుండి 2016 సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యుడిగా హోదా పొంది కోమటిపల్లి ఆర్పిసి కి మిలిషియా చీప్ గా పనిచేస్తున్నాడు. ఇతను 2017 ఏప్రిల్ నెలలో బుర్కపాల్ గ్రామం వద్ద రోడ్డు పనుల రక్షణ కోసం వచ్చినటువంటి సీఆర్పీఎఫ్ పోలీస్ల పై దాడి చేసి 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించన ఘటనలో పామెడ్ పిఎస్ పరిధిలోని ధర్మారం క్యాంప్ పై దాడి చేసిన ఘటనలో పాల్గొన్నాడు. ఈ ఘటనలో మావోయిస్టు పార్టీ బెటాలియన్ కి చెందిన కట్టమ్ దేవా, ముచ్చకి వీక్రమ్, మడకం దేవా అనే ముగ్గురు మావోయిస్టులు చనిపోయినారు. చతిస్గడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లాలోని, తుమ్మిరిగూడ గ్రామానికి చెందిన తాటి జోగా పువ్వార్తి ఎల్వోఎస్ డిప్యూటీ కమాండర్, ఏ సీఎం హోదాలో పని చేస్తున్నాడు. ఇతను 2016 సంవత్సరంలో పార్టీలో చేరి 2020 సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యుడిగా ప్రమోషన్ పొందినాడు. ఇతను 2017లో జరిగిన బుర్కపాల్ దాడిలో 25 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు మృతి చెందిన సంఘటనలో, 2020లో జరిగిన మిన్పా దాడిలో 17 మంది పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో, 2021 టేకులగూడెం దాడి 22 మంది పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో తొగ్గూడెం దాడి (2022)లో డిఆర్ జి జవాన్లు మృతి చెందిన సంఘటనలో ఇతగూడెం దాడి (2022)లో 1 పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో పాల్గొన్నాడు. పూణెం సుక్కు 2010లో మావోయిస్టు పార్టీలో చేరి పార్టీ సభ్యుడిగా పని చేయడం జరిగింది. మావోయిస్టు కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ అధ్యక్షుడు అయిన కోరం పాపారావు, కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ సభ్యులైన రౌతు హనుమయ్య, హనుమ మడవి, వెట్టి వెంకన్న, మాససోడి, మడకం దేవా, మడవి జోగా, బిరబోయిన నారాయణ, సోడి మాసు, దూడి జయరాం, మజ్జి విజయ్, షూరిటీ రవన్న, కొత్తకొండ మజ్జి హైమావతి, కల్లూరి శాంత, కల్లూరి తిరుపతమ్మ, మజ్జి నాగరత్న, మజ్జి తిరుపతమ్మ, మజ్జి సుశీల సభ్యులు లొంగిపోవడం జరుగుతుంది. వీరు మావోయిస్టులకి పోలీసుల యొక్క సమాచారం, బియ్యం, కూరగాయలు మరియు ఇతర వస్తువులు చేరవేయడం జరిగేది.

ఈ సందర్భంగా ములుగు ఎస్పీ అజ్ఞాతంలో పనిచేస్తున్నటువంటి సిపిఐ మావోయిస్టు నాయకులు మరియు సభ్యులు స్వచ్ఛందంగా లొంగిపోయి తమ కుటుంబంతో ప్రశాంతంగా జీవించాలని, లొంగిపోయిన మావోయిస్టులకు జీవన ఉపాధి మరియు పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల సదుపాయాలు అందించడానికి ములుగు పోలీస్ ఎల్లప్పుడు కృషి చేస్తుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ పిఎంజి పంచమీలాల్, ములుగు డిఎస్పి రవీందర్, వెంకటాపురం సిఐ కుమార్, పస్ర సీఐ రవీందర్, వెంకటాపురం ఎస్ఐ తిరుపతి, కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## గుడుంబా అమ్మకందారుల రిమాండ్

గీసుగొండ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ 16 వ డివిజన్ జాన్ పాక కు చెందిన భూక్యా లలిత,బోడ బుజ్జి,ఎంబాడి మల్లమ్మ,తో పాటు మనుగొండ,ఎలుకుర్తీ గ్రామాలకు చెందిన గుర్రం దేవి,బోడిగె దేవేంద్ర లు గుడుంబా అమ్ముతూ శుక్రవారం పట్టుబడగా ఎక్సైజ్ యస్ ఐ వై.జ్యోతి గీసుగొండ తహసీల్దార్ యం.డి రీయాజుద్దీన్ ముందు హజరు పరిచారు.కాగ గుండంబా అమ్మితే లక్ష పెనాల్టీ తో పాటు జైలుకు పంపుతామని,బైండోవర్ చేసినప్పటికీ వారిలో మార్పు రాకపోవటంతో గీసుగొండ తహసీల్దార్ రియాజుద్ధిన్ వారిని రిమాండ్ కు ఆదేశించారు.గుడుంబా అమ్మకం మాని ఉపాధి కొరకు ప్రభుత్వ పథకాలకు ధరకఖాస్తు చేసుకుంటే సబ్సిడీ రుణాలను అందిస్తామని ఆయన తెలిపారు.ఎక్సైజ్ అధికారులు గుడుంబా నిర్మూలనకు గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు.

## ఆదివాసీలకు అల్లం బాలకిషోర్ రెడ్డి చేయూత



గీసుగొండ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ (సూర్య)ఆదివాసీల హక్కుల కోసం 'కొమురంభీం'గడ్డ పైన ఏప్రిల్ 12,13,14 తేదీలలో ఆదిలాబాద్ లో జరిగే తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలకు తరలివెళ్ళడానికి ప్రజా సేవకులు అల్లం బాల కిషోర్ రెడ్డి రూ.15 వేలు ఆర్ధిక సహాయం చేశాడని ఆదివాసి జిల్లా యువ నాయకుడు గుర్రం దిలీప్ తెలిపారు.శుక్రవారం తుడం దెబ్బ రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని రడం భరత్ ఆవిష్కరించారు.అనంతరం ప్రజా సేవకులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాల కిషోర్ రెడ్డి రూ.15వేలు ఆర్ధిక సహాయం పంపగా జిల్లా కాంగ్రెస్ నాయకులు రడం భరత్,మండల నాయకులు అల్లం మర్రెడ్డి,మంద అనిల్ ఆదివాసి తోటి సేవా సంఘం నాయకులకు ఆర్ధికసాయం అందచేశారు.కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా తోటి సేవా సంఘం సహయ కార్యదర్శి షెడ్మాకి సదానందం, ఉమ్మడి వరంగల్ జిల్లా తోటి సేవా సంఘం కమిటి సభ్యులు కార్తీక్,ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు సోమ సాంబయ్య,సోమ అరవింద్,గుర్రం సాయి చరణ్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకే

# జై బాపు జై బీమ్ పాదయాత్ర

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య

మల్హార్, ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య : రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకే జై బాపు జై బీమ్ జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య, పిఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు అన్నారు. జై బాపు జై బీమ్ జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏఐసిసి, టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాలతో రాజ్యాంగ పరిరక్షణ కోసం గ్రామ గ్రామాన గడప గడపకు పాదయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో పెద్దతూండ్ల, అడ్వాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటస్వామి యాదవ్, అజ్మీర రాజు నాయక్ ల అధ్యకతన జై బాపు జై బీమ్ జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమాన్ని గడప గడపకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఐత రాజ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భాను కిషన్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు కొండ రాజమ్మ, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు లకవత్ సవెందర్, మండల మహిళా ఉపాధ్యక్షురాలు రజిత, మాజీ ఉపసర్పంచ్ మమత, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు



మండల రాహుల్, మాజీ సర్పంచులు బానోతు రాజు నాయక్. లోకే సుధాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి నర్సింగరావు, బండ విష్ణువర్ధన్ రెడ్డి, సబ్బిడి రమణారెడ్డి, జోడు సదయ్య, జోడు రాజేష్, జంగ పోశయ్య, ఆడువాల మహేష్, ఆడవాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంత్రి రాజ సమ్మయ్య, బియ్యని రాజమౌళి, ఉజ్జా నాయక్, అజ్మీర రాజు నాయక్, అజ్మీర లక్ష్మణ్ నాయక్, గడ్డం వేణు, జంగా పోచయ్య, మందపల్లి అంజి, బొబ్బిలి అనిల్, దొంతుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్హార్ లో ఘనంగా మహత్మ జ్యోతి రావు పూలే జయంతి




మల్హార్, ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని కొయ్యూరు ప్రదాన చౌరస్తాలో మహత్మ జ్యోతి రావు పూలే విగ్రహ కమిటీ చైర్మన్ విజయగిరి సమ్మయ్య ఆధ్వర్యంలో

### పూలే దంపతులకు భారత రత్న ప్రకటించాలి

గురువారం మహత్మ జ్యోతి రావు పూలే 198 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జ్యోతిరావు పూలే భారత ప్రప్రథమ సామాజిక తత్వవేత్త అని అణచివేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మస్థైర్యం అందించేందుకు, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేసి సత్య ధర్మ శోధక మండలిని స్థాపించి సామాజిక అసమానతల మీద ఆలు పెరగని పోరాటం చేసి అనగారిన వర్గాలు బలహీన వర్గాల, బాలికల విద్య ప్రోత్సాహకునిగా మహిళ హక్కుల పరిరక్షణ కోసం కుల, లింగ వివక్షకు వ్యతిరేకిగా పోరాడిన మహనీయులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అయిత రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కొండ రాజమ్మ, రజక సంఘం మండల అధ్యక్షులు పావురాల ఓదెలు, నాయకులు భద్రపు సమ్మయ్య, కుల సంఘాల నాయకులు అజ్మీర సమ్మయ్య, లకావత్ సురేందర్, అయ్యుబోద్దిన్, పులిగంటి రాములు, రాజయ్య, కొండూరు మమత, తిప్పల రజిత తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ,హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ల అధ్యక్షులుగా వలుస సుధీర్,పులి సత్యనారాయణ

వరంగల్ లీగల్: ఏప్రిల్ 11: మేజర్ న్యూస్ (సూర్య) ప్రజాస్వామ్యయుతంగా రహస్య బ్యాలెట్ పద్ధతిలో హోరాహోరీగా శుక్రవారం జరిగిన జిల్లా న్యాయవాద సంఘాల ఎన్నికలలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల అధ్యక్షులుగా న్యాయవాదులు వలుస సుధీర్,పులి సత్యనారాయణ ఎన్నికయ్యారు. వరంగల్ జిల్లా న్యాయవాద సంఘం అధ్యక్ష స్థానానికి ముగ్గురు న్యాయవాద అభ్యర్థులు పోటీ పడగా వలుస సుధీర్ న్యాయవాదికి విజయం చేకూరింది. అలాగే హనుమకొండ జిల్లా అధ్యక్ష స్థానానికి ఐదుగురు న్యాయవాద అభ్యర్థులు పోటీ పడగా పులి సత్యనారాయణ న్యాయవాదిని విజయం వరించింది. జిల్లా వారిగా వరంగల్ న్యాయవాద సంఘం లో ఎన్నికైన కార్యవర్గ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ప్రధాన కార్యదర్శిగా దండాపంతుల రమాకాంత్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మైదం జైపాల్ (ఏకగ్రీవం) లైబ్రరీ కార్యదర్శిగా గుండా కిషోర్ (ఏకగ్రీవం) అలాగే సంయుక్త కార్యదర్శిగా ఎం శ్రీధర్ గౌడ్, మహిళ సంయుక్త కార్యదర్శిగా ఆర్ శశిరేఖ, స్పోర్టట్స్ కల్చరల్ కార్యదర్శిగా ఎన్ శివప్రసాద్, కోశాధికారి ఎస్ అరుణ, కార్యనిర్వక కమిటీలో 30 ,20 ,10 ఏళ్ల ప్రాక్టీసు నిబంధనలపై శ్రీనివాస రావు, రమేష్, నవజ్యోతి న్యాయవాదులు ఏకగ్రీవం కాగా ,పోటీ ద్వారాఎం రాజు, జె రవి ,ఎం మేఘనాథ్, ఎం మహేందర్లు ఎన్నికయ్యారు. అలాగే హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా న్యాయవాది న్యాయవాది కొత్త రవి ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా చిర్ర రమేష్, కోశాధికారిగా చింత సాంబశివరావు ఎన్నికయ్యారు. అలాగే సంయుక్త కార్యదర్శిగా ఎం కె అంబేద్కర్ (ఏకగ్రీవం), స్పోర్టట్స్ కల్చరల్ కార్యదర్శిగా సి మల్లేష్, లైబ్రరీ కార్యదర్శిగా కే వెంకటేష్ ఎన్నిక కాగా, కార్యనిర్వహక కమిటీలో 30 ఏళ్ల ప్రాక్టీస్ నిబంధనలో కే రాజేశ్వర్, అలాగే 20 ఏళ్లు 10 ఏళ్ల ప్రాక్టీసు





నిబంధనలో కే ఆశీర్వాదం, ఇందిర వేదకుమారి ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. అలాగే మహిళా కార్యవర్గ సభ్యురాలిగా కె స్వాతి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మిగతా నాలుగు కార్యవర్గ సభ్యుల్లో పోటీ ద్వారా శివ కుమార్ యాదవ్, డి సునీల్ కుమార్, పి కమలాకర్, నిఖిల్ కుమార్ న్యాయవాదులు ఎన్నికయ్యారు. వీరంతా ఏడాది కాలం పాటు తమ సేవలను అందిస్తారు. వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల ఎన్నికల అధికారులుగా సీనియర్ న్యాయవాదులు సిహెచ్ చిదంబర నాథ్, టి రవీందర్రావు, కొండ బత్తుల రమేష్ బాబు, సహా పలువురు జూనియర్ న్యాయవాదులు ఎన్నికల నిర్వహణలో తమ సహాయ సహకారాలు అందించారు.

# మహాత్మా జ్యోతి బాపూలే ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్11, మేజర్ న్యూస్ (సూర్య): హక్కుల కోసం పోరాడిన మహాత్మా జ్యోతి బాపూలే బలహీన వర్గాలకు ఆత్మ స్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడినమహానీయుడు జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బాపూలే 199వ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జ్యోతి వెలిగించి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ తో పాటు వివిధ సంక్షేమ సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతి బాపూలే జీవిత చరిత్రను వివరిస్తూ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతి





బాపూలే అని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ఉద్యమకర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహాత్మ జ్యోతి భాపూలేను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని పేర్కొన్నారు. ఆయనను స్మరించుకోవడం ప్రతి ఒక భారతీయుడి బాధ్యత అని అన్నారు.ఈ కార్యాక్రమంలో బి.సి. డెవలప్మెంట్ అధికారి ఎం. నరసింహస్వామి, మైనారిటీ శాఖ అధికారి శ్రీనివాస్, జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి విజయ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు మదన్ మోహన్, వినోద్, కుల సంఘాల నాయకులు కామా సంజీవరావు, కిషన్ నాయక్ బోడ లక్ష్మణ్ నాయక్, పొన్నాల యుగంధర్, చిత్తారి సోమన్న, సూర్య ప్రకాష్, సాయికుమార్, పింధ్రాల రాందాస్, మంద శశి, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ నీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### కలెక్టరేట్ లో ఘనంగా జయంతి వేడుకలు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 11 మేజర్ న్యూస్: ఆదర్శ నీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినమహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పూలే చేసిన పోరాటాలు, పాఠశాలల స్థాపన ద్వారా విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. పూలే దూరదృష్టి, సామాజిక సేవా దృక్పథం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఏదైనా మార్పు మనలో వచ్చాకే సమాజంలో మార్పు వస్తుందని విస్వసించిన వ్యక్తి జ్యోతీరావు పూలే అని అందుకే ఆయన అందరికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. మహిళలకు విద్య ఎంతో అవసరమని భావించి తన భార్యను విద్యావంతురాలిని చేసి ఆమె ద్వారా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. ఆ రోజుల్లోనే సామాజిక న్యాయం అనే కొత్త ఆలోచన విధానాన్ని తీసుకువవచ్చి మార్పుకోసం కృషి చేశారని అన్నారు. ఈనాటికి ఆయన ఆశయాలను స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ఆయన జీవితాన్ని, సేవలను స్మరించుకున్నారు. మహాత్మ పూలె ఆలోచనలను అనుసరిస్తూ సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి శైలజ, డీఈఓ రాజేందర్, పరిశ్రమల శాఖ జిఎం.సిద్దార్థ, డిఆర్డీఓ నరేష్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి ఇతర శాఖల జిల్లా అధికారులుతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు, పలువురు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సెమినార్ హాల్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి ,ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రూ. 80 లక్షల వ్యయంతో నిర్మాణ దశలో ఉన్న సెమినార్ హాలు పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య సందర్శించారు. గ్రంథాలయానికి సంబంధించి సెమినార్ హాల్ నిర్మాణ దశలో ఉండగా పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. గ్రంథాలయంలోని అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతానని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయ సెమినార్ హాల్ నిర్మాణ పనులలో జాప్యం లేకుండా పూర్తి



చేయాలన్నారు. నిర్మాణ పనులు నాణ్యతగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్, జిల్లా ఖజానా శాఖ అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్, ఈఈ నరేందర్ రెడ్డి, డిఈ జలీల్ ఖాన్, జిడబ్ల్యుఎంసి డిఈ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.






## ప్లాట్ రిజిస్టర్ పేపర్లు పోయినాయి

నేను ఎక్కడి స్వరాజ్యలక్ష్మి w/o . రాజమౌళి. H.No.2-26 .2-26 వెల్లంపల్లి గ్రామము, పరకాల మండలము, హన్మకొండ జిల్లా. నేను తేదీ 10 -04 -2025 రోజున ఇంటి నుండి హనుమకొండకు ప్రయాణిస్తుండగా పరకాల బస్టాండ్ లోDoc No. 337/1985 నెంబరు గల ప్లాట్ రిజిస్ట్రేషన్ పేపరు పోయినాయి. దయచేసి ఎవరికైనా దొరికినచో నా నెంబర్ 9177711434 కి తెలియపరచగలరు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

## వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య

## భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



జనగామ అర్బన్, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ సూర్య: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశ కమిటీ చైర్మన్ కడియం కావ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటీ కో-కన్వీనర్ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, డీఆర్డీఏ వసంత లతో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటీ కో-కన్వీనర్ చామల



కిరణ్ కుమార్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశ కమిటీ చైర్మన్ కడియం కావ్య అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా సామాజిక తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలేకి 199వ జయంతిని పురస్కరించుకొని వారందరూ కలిసి జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వివిధ శాఖల అభివృద్ధి పనులకు సంబంధించిన పలు అంశాలపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించి, సమీక్షించారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశ కమిటీ ఛైర్మన్ కడియం కావ్య మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఒక్కసారి కూడా దిశ సమావేశం నిర్వహించలేదని, ఇక పై నిరంతరం దిశ సమావేశం ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బాలసదన్ లో మహిళల పట్ల ప్రత్యేక పర్యవేక్షణతో పాటు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్ జెండర్లకు వారానికి రెండు సార్లు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు.ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటీ కో-కన్వీనర్ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు మరింతగా కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన, చర్చించిన, పరిష్కార విషయాలను ప్రతి మూడు మాసాలకు సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. జాతీయ రహదారుల రంగంలో పనులు వేగవంతం అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లను అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు ,నాలాల మరమ్మతులపై చర్యలు చేపట్టాలని, అప్పుడే రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి ఉపాధి హామీ పథకం కింద 31 లక్షల 7 వేల పని దినాలను కూలీలకు కల్పించడం జరిగిందని, అలాగే రాష్ట్రంలో 4వ స్థానంలో ఉన్నామన్నారు. ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన పథకం కింద భూగర్భ జలాలను పెంపొందించే విధంగా వాటర్ షెడ్ పనులను చేపట్టామన్నారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల కింద పట్టణంలో 760 ఇళ్లకు, గ్రామీణంలో 3633 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. సమీక్ష సమావేశంలో ఆర్డీఓ గోపీరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్

**జాబ్ మేళాకి 23,238 మంది నిరుద్యోగులు హాజరు**

**5,631 మందికి వెంటనే నియామక పత్రాలు అందజేత**

**18 వేల రిజిస్టర్ చేసుకున్నారు**

**9046 మంది నిరుద్యోగులు ఫైనల్ రౌండ్ కి సెలెక్ట్**



వరంగల్, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని ఎంకే నాయుడు కన్వెన్షన్ హాల్లో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్ గా ముగిసింది. జాబ్ మేళాకు ఊహించ దానికంటే భారీ సంఖ్యలో అభ్యర్థులు హాజరైనారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నియామక పత్రాలను అటవీ ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేశారు. నిరుద్యోగ సమస్యను పారద్రోలడానికి ఇలాంటి జాబ్ మేళాలు ఎంతో గాను ఉపయోగ పడతాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా నిరుద్యోగుల కళ్ళల్లో ఆనంద భాష్పాలు కనిపించాయి. జాబ్ మేళా కార్యక్రమంలో నిరుద్యోగ యువత కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయడంతో జాబ్ మేళా సక్సెస్ అయింది. కాగా, జాబ్ మేళాలో మొత్తం 23,238 మంది నిరుద్యోగ యువత హాజరు కదా, 5,631 మందికి ఉద్యోగాలు లభించాయి. 18 వేల మంది రిజిస్టర్ చేసుకోగా 9046 మంది ఉద్యోగ



అభ్యర్థికి ఫైనల్ రౌండ్ కి షార్ట్ లిస్టు అయ్యారు. వీరికి మరొక పరీక్ష నిర్వహించి సెలెక్ట్ చేస్తారని ఆయా కంపెనీల నిర్వాహకులు తెలిపారు. అయితే, ఇంత సంఖ్యలో నిరుద్యోగ యువత హాజరు అయి... సంపూర్ణంగా వినియోగించుకోవడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమా విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మంత్రి కొండా సురేఖ కృతజ్ఞతలు చెప్పారు.





# కాంగ్రెస్ అంటేనే మోసం

**కాంగ్రెస్ పాలనలో తెలంగాణ మళ్లీ దగా**

**నాడు తెలంగాణ అభివృద్ధికి చిరునామా**

**నేడు ప్రజల ఆక్రందనలకు కేంద్రం అవుతుంది**

**బహిరంగ సభ ను విజయవంతం చేయండి**

హనుమకొండ, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ అంటేనే మోసమని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, బీఆర్ ఎస్ పార్టీ శాసన మండలి ప్రతి పక్ష నేత ఎమ్మెల్సీ సిరికొండ మధు సూదనాచారి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ మళ్లీ దగా పడుతుందని చెప్పారు. నాడు తెలంగాణ అభివృద్ధికి చిరునామా నేడు ప్రజల అక్రందనలకు కేంద్రం అవుతోందని తెలిపారు. కేసీఆర్ ప్రపంచం మొత్తం తెలంగాణ వైపు చూసేలా చేశారని పేర్కొన్నారు. తెలంగాణకు నాడు ద్రోహం చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. బలిదానాలకు కారణం కూడా కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ బహిరంగ సభ కు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి లు కష్టపడుతున్నారని తెలిపారు. పార్టీ నేతలు సభ ను విజయవంతం చేసుందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఇటు రైతులు , అటు పార్టీ శ్రేణులు సభ కోసం సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. వేలాది వాహనాల్లో లక్షలాది మంది సభకు రావడానికి సిద్దమైనారని చెప్పారు. సభకు వచ్చేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని ఎందుకంటే కాంగ్రెస్ పై వ్యతిరేకత అందుకే నిలదీతలు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజల కోసమే మేము సంవత్సర కాలం ఆగామ ని కానీ నేడు ప్రజలే మమ్మల్ని కోరుకుంటున్నారని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితల సతీష్ బాబు, నన్నపునేని నరేందర్ , మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, వాసుదేవ రెడ్డి, సాంబారి సమ్మారావు, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

గీసుగొండ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ (సూర్య): రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ అన్నారు.శుక్రవారం ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు పరకాల శాసన సభ్యులురేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు 17వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ పసునూరి వేణుగోపాల్ (సాల్మన్ ) అధ్యక్షులు,దుపకుంట గ్రామ పార్టీ అధ్యక్షులు జన్ను బాబు,స్తంభంపల్లి గ్రామ దుస్సా కమలాకర్, ఆదర్శ నగర్ అధ్యక్షులు రావుల యాదగిరి ఆధ్వర్యంలో జిడబ్ల్యుఎంసి17వ డివిజన్ దుపకుంట,స్తంభంపల్లి,ఆదర్శ నగర్ గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా 17వ డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ గాంధీ,అంబేద్కర్, ఆశయాలను కొనసాగిస్తామని,బీజేపీ మత రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.రాహుల్ గాంధీ చేపట్టిన న్యాయ్ భారత్ జోడో పాద యాత్ర ద్వారా రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా దేశమంతటా పాదయాత్ర చేసినట్లు తెలిపారు.బీజేపీ రాజ్యాంగ విరుద్ధ పనులకు అడ్డుకట్ట వేశామని,స్వాతంత్రం కోసం కొట్లాడిన గాంధీజీని ,రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ రాజ్యాంగ విలువలు కాపాడుతామని ప్రతిజ్ఞ చేసిననట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ నాయకులు కొమురరెడ్డి 16వ డివిజన్ అధ్యక్షులు దూపకి సంతోష్, డివిజన్ నాయకులు 15,16,17వ కంటెస్టెడ్ కార్పొరేటర్లు , మాజీ




సర్పంచ్ లు,డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ,గ్రామ పార్టీ అధ్యక్షులు,రాజీవ్ యువ వికాస్ సభ్యులు,డివిజన్,గ్రామ యూత్ సభ్యులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,డివిజన్ సోషల్ మీడియా గ్రామ,డివిజన్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# ఓసిపి డంపుయార్డు పనులకు ఉపాధి కూలీల నిరసన



మల్హర్, ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల లోని టిజి జెన్కో ఓసిపి బ్లాక్ 1 డేంజర్ జోన్ లోని ఇండ్ల కు వంద మీటర్ల దూరంలో మట్టిని డంపింగ్ చేయడాన్ని గమనించిన భూ నిర్వాసితులు ఓసిపి అధికారులను అడ్డుకుని వెనక్కి పంపించారు. ఇండ్లకు దగ్గర మట్టి డంపింగ్ చేయడం పట్ల శుక్రవారం భూ నిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షులు కేసారపు రవి ఆధ్వర్యంలో తాడిచెర్ల గ్రామంలోని చింతల కుంటలో కొనసాగుతున్న ఉపాధి హమీ పనులతో తాడిచెర్ల, కాపురం భూ నిర్వాసితులు సుమారు 200 మంది నల్ల బ్యాడ్జీలతో ఉపాధి పని ప్రదేశంలో నిరసన వ్యక్తం చేశారు. 2013 భూ సేకరణ చట్టం నిబంధనలను తుంగలో తొక్కి పునరావాసం కల్పించకుండానే బొగ్గు వెలికితీత పనులు చేస్తున్నారని

**సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని వేడుకోలు**

అన్నారు. 8 ఏళ్లుగా బ్లాస్టింగ్ వల్ల తమ గృహాల గోడలు బీటలు వారి ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా శారీరకంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. డేంజర్ జోన్ లో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేంత వరకు ఇండ్ల పక్కన డంపుయార్డు పనులు చేయవద్దని నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డేంజర్ జోన్ ఇండ్లకు నష్టపరిహారం పునరావాసం చెల్లించి సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## అంగన్ వాడి లో పోషణ పై అవగాహన



కాటారం, ఏప్రిల్ 11, మేజర్ సూర్య న్యూస్: పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాటారం మండలంలోని గుండ్రాత్ పల్లి, దామర కుంట1,2, మల్లారం, కటకుపల్లి అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, తమ ఆరోగ్యం పై దృష్టి సాధించాలని హిమోగ్లోబిన్ శాతం పెంచుకోవాలని అన్నారు. ప్రతిరోజు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని, దానితోపాటు వ్యాయామం చేయాలన్నారు. పౌష్టికాహార ప్రాముఖ్యత, ఇంటి పరిసర ప్రాంతంలో పరిశుభ్రతపై, పిల్లలకు చేతులు కడుక్కునే విధానంతో పిల్లల్లో పెరుగుదల పర్యవేక్షణలో పోషణ గురించి తల్లులకు అవగాహన కల్పించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి గ్రామస్తుల పోషణ పక్షం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వేమునూరి వెంకటలక్ష్మి, జయలక్ష్మి, రాజ్యలక్ష్మి, సుజాత, వసుమతి, కౌసల్య, త్రివేణి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతి రా పూలే అంబేద్కర్ జయంతి



ఏటూరు నాగారం. ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం యందు శుక్రవారం రోజున రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగింది. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా,బి. రేణుక అధ్యక్షత వహించి మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే సమాజంలోని కులపరమైన వివక్షలను, అన్యాయాన్ని రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడు అని, కొనియాడారు. అనంతరం రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి కె.రమేష్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న కుల వ్యవస్థను నిర్మూలించడానికి మరియు బడుగు బలహీన వర్గాల విద్యావ్యాప్తికి జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని తెలిపారు. ముందస్తుగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, సంపత్, మున్ని, జీవవేణి, రాజశేఖర్, సుమలత, భావన, అభిలాష్, భాస్కర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎమ్మార్పిస్ ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే జయంతి



మల్హర్, ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్లలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతి రావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాండ్ర దినేష్, ఇందారపు మొగిలి, సమ్మయ్య, కేసారపు అరుణ్, శ్రీనివాస్,చరణ్, హేమంత్, రఘు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన బార్ అసోసియేషన్ సభ్యులను సన్మానించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్



ములుగు, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 11 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా న్యాయ స్థానం లో జరిగిన బార్ అసోసియేషన్ ఎలక్షన్ లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు అడ్వకేట్ వేణుగోపాల చారి, వారి కార్యవర్గాన్ని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బజారు శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులు మేకల మహేందర్, కార్యదర్శి బిక్షపతి, కోశాధికారి బానోతు స్వామిదాస్, జాయింట్ సెక్రెటరీ రాజేందర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ రాచర్ల రాజకుమార్, ఈసీ మెంబర్లు మేకల అశోక్, సూర్యం పాల్గొన్నారు



# నేటి నుండి శ్రీ పాంచాల రాయస్వామి జాతర

### రాత్రి బండ్లు తిరుగుట...భక్తుల మొక్కులు

### 13 న చక్రస్నానం,అభిషేకం

### పురాతన ఆలయానికి ఆదరణ కరువు



గీసుగొండ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని శాయంపేట హవేలీ గ్రామంలో అతి పురాతనమైన శ్రీ ఆది మహాలక్ష్మి సమేత శ్రీ పాంచాల రాయ స్వామి శ్రీకృష్ణ దేవస్థానము బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 12న రాత్రి జాతర జరగనున్నట్లు ఆలయ అర్చకులు కొండపాక వంశీ కృష్ణమాచార్యులు తెలిపారు. బ్రహ్మోత్స వాల్లో భాగంగా 12వ తేదీన సుదర్శన హోమం, బలిహరణ, మంగళ శాసనం, నిత్య హోమము,పూర్ణాహుతి, కుంకుమార్చన,జాతర బండ్లు తిరుగుట, మొక్కు బడులు,స్వామి దర్శనాలు ఉంటాయని,13వ తేదీన చక్రస్నానం, అభిషేకము నిత్య పారాయణం,రథోత్సవం ఉంటుందని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

**ఆలయ ప్రాముఖ్యత**

1503 సంవత్సరంలో సీతాపతి రాజు చేసిన శాసనాల్లో 33వ శ్లోకంలో పాంచాల రాయస్వామి దేవాలయం గురించి ప్రస్తావించినట్లు ఉంది.అలాగే దుర్మార్గులచే చేతికి చిక్కిన ద్రౌపది పాంచాలిని అక్షయ వస్త్రములు ఇచ్చి రక్షించి నటువంటి శ్రీకృష్ణుని అవతారమే పాంచాల రాయస్వామిగా అవతరించాలని పురాణం చెప్తుంది. దుష్టుల స్థానభ్రంశమైన ఈ ఆలయాన్ని చింతాకునాడు రాజు ఆలయాన్ని వైభవంగా పుణప్రతిష్టించారని చరిత్ర లో ఉంది. అన్యమతస్తుల వల్ల ఈ ఆలయం ధ్వంసం అయింది,వైష్ణవ ఆలయాలను కూల్చేసి శివాలయాలు మాత్రమే వైభవంగా ఉంచేవారు.ధ్వంసం జరిగిన ఈ ఆలయాన్ని సీతాపతి రాజు తిరిగి ఆలయాన్ని పునర్నిర్మించారు.ఈ దేవాలయం నుండి వేయి స్తంభాల దేవాలయం,ఖిలా వరంగల్ కు సొరంగ మార్గం ఉందని,కాకతీయ రాజులు ఆ మార్గం ద్వారా వచ్చి పాంచాల రాయునికి పూజలు చేసి వెళ్లేవారని చెబుతుంటారు. పాంచాలిని (ద్రౌపది) కాపాడడంతో



శ్రీకృష్ణుడు పాంచల రాయుడుగా అవతరించాడని,ఇక్కడ ఉన్న ఏకశిల విగ్రహం చూస్తే ఎంతో రమణీయంగా, మహిమత్వాన్ని కలిగిస్తుంది.ఈ ఏకశిలా విగ్రహంలో శ్రీమహావిష్ణువు నాలుగు హస్తాలను కలిగి ఉండి ఒక్కో హస్తంలో శంఖం,చక్రం,గద,పద్మ ఉంటాయి.మకర తోర్ణంలో దశావతారమైన మత్స్య,పూర్ణ,వరాహ, నరసింహ,వామన,బలరామ,కృష్ణ,బుద్ధ, కల్కి అవతారాలు దర్శనమిస్తాయి. స్వామివారిని దీపాల వెలుగులో ఏకాంత దర్శనంలో చూస్తే ప్రత్యేక జగన్మోహిని రూపంలో దర్శనమిస్తారు.స్వామి వారి కాళ్లకు పట్టీలు,మట్టెలు,తల వెనుక భాగంలో ఆడవారికి ఉన్నట్లు కొప్పు ఉంటుంది.



**పురాతన ఆలయాలను అభివృద్ధి చేయాలి**
**అర్చకులు - కొండపాక వంశీ కృష్ణమాచార్యులు**

గీసుగొండ మండలం శాయంపేట హవేలీ గ్రామంలో ఉన్న శ్రీ పాంచాల రాయస్వామి ఆలయం ఎంతో పురాతనమైనదని, కాకతీయుల కాలం కంటే ముందే ఈ ఆలయం నిర్మించి ఉందని అన్నారు. ఎంతో చారిత్రాత్మక కలిగిన ఈ ఆలయం గుర్తింపులో వెనుకబడిందని అన్నారు. ఇక్కడ ఎలాంటి మొక్కు కోరుకున్నా వంద శాతం నెరవేరుతుందని తెలిపారు.ప్రభుత్వం పురాతన ఆలయాలను గుర్తించి,వాటిని అభివృద్ధి చేసి పూర్వ విలువలను కాపాడాలని కోరారు.కాగా ఇక్కడి శ్రీ కృష్ణుడి విగ్రహం మాదిరిగానే అయోధ్యలో ప్రతిష్టించిన బాల రాముని విగ్రహం ఉంటుందని ఆయన తెలిపారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

### పాదయాత్ర నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి, ఏప్రిల్ 11(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కొలను పల్లి ఆరెగూడెం, జయరాం తండా(కె) గ్రామాలలో జై బాపు,జై భీమ్ జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు ఈ సందర్భంగా గ్రామాలలో మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోలతో గ్రామాలలో పాదయాత్ర చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవ మరువలేనిది అన్నారు ఆయన రచించిన రాజ్యాంగం తోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయి అన్నారు కేంద్రంలో బిజెపి సర్కార్ నియంతృత్వ పోకడలను కొనసాగిస్తుందని అన్నారు.డీలిమిటేషన్ తో దక్షిణాదిలో ఎంపీ సీట్ల ప్రక్రియకు తెరలేపిందని అందుకే రాజ్యాంగం పరిరక్షణ యాత్రలో ప్రజలకు కేంద్ర




ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరిస్తున్నామని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల సురేందర్ రావు, పాలకుర్తి దేవస్థానం కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు, మాచర్ల ప్రభాకర్,సమ్మయ్య,రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య,ఎండీ ఉస్మాన్, పాల్వంచ కోటేశ్వర్, ఎండి అఫ్రోజ్, ఐరెడ్డి ఎల్లారెడ్డి, గజ్జి శ్రీనివాస్, సూదుల నిఖిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు

తొర్రూరు , ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ (సూర్య) : సామాజిక విప్లవానికి పునాదులు వేసిన నాయకులు ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యండి యాకుబ్ అన్నారు. తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) తోరూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకుబ్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి డోనక దర్గయ్య లు పాల్గొని మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వేల సంవత్సరాలుగా మెజారిటీ ప్రజలైన శూద్రులకు అక్షర జ్ఞానాన్ని దూరం చేసిన మనుస్మృతి పై తిరుగుబాటు చేసిన మహాయోధుడు సామాజిక విప్లవ స్ఫూర్తి శిఖరం జ్యోతిబాపూలే పూలే దంపతుల వల్లే దేశంలో మెజారిటీ ప్రజలకు విజ్ఞాన దారులు ఏర్పడ్డాయియాని వారు అన్నారు. కేవలం బ్రాహ్మణులు మాత్రమే చదవాలి, శూద్రులు చదవకూడదు , చదువును



వినకూడదు అనే నాటి సామాజిక విషపు షరతులను తెగనరికిన మహానీయుడు పూలే మనువాద కబంధహస్తాల్లో నలిగిపోతున్న విద్యను సమాజంలో మనుషులందరికీ సమానంగా దక్కాలని పరితపించాడు మహాత్మ జ్యోతిరావు పూలే అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి, డోనక యాకంత, ఐత సుజాత, శేశికల,నీలమ్మ, అనపర్తి దేవేంద్ర,ఎల్లయ్య అగమ్మ, రాములు,యకేష్ ,సురేష్ ,గట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సమిష్టి కృషితో సరస్వతి పుష్కరాలను

# విజయవంతం చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో దేవాదాయ శాఖ

### ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 11 మేజర్ న్యూస్: సరస్వతి పుష్కరాలను సమన్వయంతో, అన్ని విభాగాల అధికారులు సమిష్టి కృషితో విజయవంతంగా నిర్వహించాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అన్నారు.శుక్రవారం దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, పర్యాటక శాఖ ఎండి ప్రకాష్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో పుష్కరాల సందర్భంగా జరుగుతున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వివరించారుఅనంతరం దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, సరస్వతి పుష్కరాల ప్రాధాన్యతను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. భక్తులకు సమాచారం అందించేందుకు ప్రత్యేక యాప్ రూపకల్పన జరుగుతోందని తెలిపారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పుష్కరాల 12 రోజుల కార్యక్రమాల షెడ్యూల్ను ముందుగా రూపొందించి, ప్రతి రోజు జరిగే కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. టెంట్ సిటీ ఏర్పాటుకు సంబంధించి పర్యాటక శాఖ ఎండి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి రోజు జరిగే హారతి, సంగీత కార్యక్రమాలకు ప్రత్యేక ఇంచార్జు నియమించాలని సూచించారు. ట్రాఫిక్ సునాయాసంగా కొనసాగేందుకు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, వివిధ శాఖల స్టాళ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆధ్యాత్మిక పుస్తకాలప్రదర్శన ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిపిఓ నారాయణ రావు, ఇరిగేషన్ ఈఈ తిరుపతి రావు, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, విద్యుత్తు శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, దేవస్థానం ఈఓ మహేష్, మత్స్యశాఖ అధికారి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించిన

## 9 మంది వాహనదారులకు జైలు

వరంగల్ లీగల్ ఏప్రిల్ 11 :మేజర్ న్యూస్ (సూర్య): మద్యం సేవించి వాహనాన్ని నడిపిన1) గుగులోత రాజు 2) బొంత అశోక్,3)అడకట్టు సాయికుమార్,4)కూస రాజు,5)సట్ల రాజు 6)కూరపాటి కర్ణాకర్, 7)ఓర్సు రాజు,8)బోయిని శ్రీశైలం,9)బడే శివ కుమార్లకు రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి ఎస్.ఫాతిమా చిన్నప్ప శుక్రవా రం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. నగర పోలీసు కమిష నర్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో బుధ,గురువారాల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరంగా పేర్కొంటూ పైన పేర్కొన్న వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించగా,కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ ఆ వ్యక్తులను హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు.

# మహిళ ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం



కొత్త గూడ ఏప్రిల్ 11 (మేజర్ న్యూస్ ( సూర్య): ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం దేశానికె ఆదర్శంఅని మంత్రి సీతక్క అన్నారు, శుక్రవారం రోజున మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం లోని గుంజేడు గ్రామంలో రేషన్ కార్డుదారుడు సిరబోయిన క్రాంతి కుమార్, వారి కుటుంబ సభ్యులు పద్మ, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అటవీ శాఖ అధికారి విశాల్, తదితర అధికారులతో కలిసి సీతక్క సన్న బియ్యం భోజనం చేశారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు చేదోడు, వాదోడుగా ఉంటుందని అన్నారు, ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు ఈ సన్న బియ్యం పథకంఎంతోఉపయోగపడుతుందని అన్నారు, మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత బస్సు ప్రయాణం, 500 కె గ్యాస్ పంపిణీ పథకం, వడ్డీ లేని రుణల ద్వారా మహిళలు వివిధ నూతన వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు, ఇప్పపువ్వు ద్వారా ఉత్పత్తి అయ్యే పదార్థాల ద్వారా మహిళలకు ప్రతి ఒక్కరికి ఎంతో ఆరోగ్యకరమైన పదార్థాలు తయారు చేయాలని సూచించారు, సోలార్ విద్యుత్ సరఫరా ప్లాంట్, వ్యవసాయ ఆధారిత వ్యాపారులతోపాటు వాణిజ్య వ్యాపారాలను ప్రారంభించాలన్నారు, కొత్తగూడ మండలం శ్రీ గుంజేడు ముసలమ్మ గ్రామ ఐక్య సంఘానికి 60 లక్షలు, వడ్డీ లేని రుణాలు, 25 కోట్ల బ్యాంకు లింకేజీ, గంగారం మండలానికి 15 లక్షల వడ్డీ లేని రుణాలు, పది కోట్ల బ్యాంకులు లింకేజ్ మంజూరు చేయడం జరిగిందన్నారు,శ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రకటించి 50 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలని, చుట్టుపక్కల అడవిని పెంపొందించాలని, ప్రభుత్వం, ఆలయ అభివృద్ధి



కమిటీ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు, ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం అంతర్గత రోడ్ల అభివృద్ధి, త్రాగునీరు సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, క్యూలైన్ల నిర్మాణం, తదితర సౌకర్యాలు



కల్పించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు, మహిళలకు, పౌష్టిక ఆహారం అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోషణా పక్షం, కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో వారికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు, కొత్తగూడ మండలం గాంధీనగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించి సామూహిక శ్రీమంతాలు, అక్షర అభ్యాసం, అన్నప్రాసం, చేశారు,అనంతరం ములుగు నియోజకవర్గం లోని కొత్తగూడ, గంగారం మండలాలు, జిల్లా అభివృద్ధిపై సంబంధిత అధికారులు పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అన్ని విభాగాల సిబ్బందితో సమీక్షసమావేశంనిర్వహించారు,ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అటవీ శాఖ అధికారి విశాల్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిడబ్ల్యుఓ ధనమ్మ, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, స్థానిక తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్, జిల్లా అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

---



## సమాజం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే

### మంత్రి కొండా సురేఖ

వరంగల్ టౌన్, ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య: సమాజంలో అన్ని వర్గాల సమానత్వం కోసం పోరాడిన మహనీయులలో మహాత్మా జ్యోతిబా పూలే ఒకరని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు జంక్షన్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, వరంగల్ పశ్చిమ, వర్ధన్న పేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి కే ఆర్ నాగరాజు,కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని రుగ్మతలను పారద్రోలడానికి ఉద్యమిస్తూ భవిష్యత్ తరాలకు మార్గం చూపిన మహనీయుల్లో జ్యోతిబాపూలే ఒకరని పేర్కొన్నారు. మహిళలు విద్యావంతులు కావాలని చెప్పిన మొదటి వ్యక్తి జ్యోతిబా పూలే అని అన్నారు. జ్యోతిబాపూలే సతీమణి అయిన సావిత్రిబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలను అందించారని, పూలే దంపతులు ఆనాడే బాలికల కోసం విద్యాలయాన్ని స్థాపించి బాలికలు చదువుకోవాలని అవగాహన కల్పించారని గుర్తు చేశారు. కార్యక్ర మంలో హనుమకొండ, వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, హనుమకొండ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

---

## మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఏప్రిల్ 11 ,మేజర్ న్యూస్ సూర్య: మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి, మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారుడిగా, కుల వివక్షతకు వ్యతిరేకంగా అన్ని వర్గాల సమానత్వానికి పాటుపడిన మహాత్మా జ్యోతిబా పూలే సేవలు నేటి సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. సమానత్వం లేని కాలంలో సత్య శోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి సమానత్వానికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడటమే కాకుండా, సంఘ సంస్కర్తగా సేవలందించారని, ఆయన చేసిన కృషి ఫలితంగానే సమాజంలో నేడు మార్పులు వచ్చాయని తెలిపారు. ఆనాటి పరిస్థితులు, నేటి పరిస్థితులు వేరైనప్పటికీ, మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే చదువు ప్రాముఖ్యతను విస్తరింపజేశారని, ప్రత్యేకించి మహిళల విద్యకు కృషి చేశారని పేర్కొన్నారు. సతీసహగమనం, వర్ణ వ్యవస్థ నిర్మూలనకు తన జీవితాన్ని త్యాగం చేశారని వెల్లడించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని నూతనంగా ప్రారంభించిందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చెందిన





నిరుద్యోగ యువతీ, యువకుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తోందని పేర్కొన్నారు. ఈ నెల 14 వరకు ఆసక్తి గల వారు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అదే విధంగా పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రంలో దరఖాస్తులకు సంబంధించిన ధ్రువపత్రాలను సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడారు. దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబా పూలే అని కొనియాడారు. అంతకుముందు సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలచే మహాత్మా జ్యోతిబా పూలే గొప్పతనాన్ని తమ పాటల ద్వారా ఆహుతులకు తెలియజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రవీందర్, డీఎస్సీడీఓ విక్రమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కల్లు గీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బార్నె వెంకట మల్లయ్య, జిల్లా పద్మశాలి సంఘ అధ్యక్షులు వేముల బాలరాజ్, విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు నారోజు రామేశ్వర చారి, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జామ మల్లేష్, కురుమ సంఘ అధ్యక్షులు బాల్దే మల్లేశం, వడ్డెర సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి దుర్గయ్య, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు శివరాత్రి కుమార్, సంచార జాతుల జిల్లా అధ్యక్షులు కడారి రమేష్, కురుమ సంఘ పట్టణ కార్యదర్శి జూకంటి శ్రీశైలం, రజక సంఘ నాయకులు మామిడల రాజు, కురుమ సంఘ నాయకులు మంగ రామకృష్ణ, సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురాములు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



## ఎమ్మెల్యే కడియం శ్రీహరి సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

జఫర్ గడ్, ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య: పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని తాసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై మండలానికి సంబందించిన 68 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 68లక్షల 07వేల 888రూపాయల విలువగల చెక్కులను అలాగే 26మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 07లక్షల 68వేల 500రూపాయల విలువగల చెక్కులను మొత్తం 94మంది లబ్ధిదారులకు 75లక్షల 76వేల 388 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా వెంటవెంటనే పరిశీలించి త్వరితగతిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలైన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విపరీతమైన ఆర్థిక ఇబ్బందులలో ఉన్నా పేదలకు సంక్షేమ పథకాలు ఆపకూడదనే ఉద్దేశ్యంతో



సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు, ఆశీర్వాదలు ఉండాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, తాసిల్దార్ శంకరయ్య, ఉప తాసిల్దార్ అనిల్ బాబు, ఆర్ ఐ లు బల రామ స్వామి, దేవేందర్ కాం,గ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మంచాల ఎల్లయ్య, డిసిసి కార్యదర్శి అన్న బోయిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జారి రాజు, బిక్షపతి, కుల మోహన్రావు, ఎడ్ల వెంకటస్వామి, గాదెపాక సుధా కర్ బాబు, పెద్దిరెడ్డి, ఇల్లందుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూక్య సురేష్, ఇల్లందుల బాబు, అన్నెపు అశోక్, ఇల్లందుల మొగిలి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ కృష్ణమూర్తి, కుల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్



ములుగురూరల్, ఏప్రిల్ 11 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు మండలం అబ్బాపురం గ్రామంలో మహిళా సంఘాలచే ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ వెంట కోశాధికారి ఎలగందుల మోహన్, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి, ములుగు డీపీఓ గోవింద్ చౌహన్, ఏపీఎం జవహర్, ఐకెపి సెంటర్ నిర్వాహకులు సరిత, స్రవంతి, అక్షయ, పద్మ, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యమును మాత్రమే రైస్ మిల్లులకు పంపాలని సెంటర్ నిర్వాహకులకు బాదం ప్రవీణ్ సూచనలు చేశారు.

## పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలి సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి



నెక్కొండ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సిపిఎం పార్టీ నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామంలో పెంచిన గ్యాస్ ధరలను వ్యతిరేకిస్తూ శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరరూ 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర 876 నుండి 905 కి పెరగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ ధరలు మోపటం దారుణమని అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వామి , అనూష , వెంకటమ్మ , సుభద్ర, సుమ, రజిత, మనిషా , రజిత తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే ఆశయాలు సాధించాలి

జఫర్ గడ్, ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య: సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి కృషిచేసిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించాలని జఫర్గడ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం మోడల్ స్కూల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్య కోసం జ్యోతిరావు కృషి చేశారన్నారు. బాలికల విద్య కోసం, వితంతువుల కోసం, అనాధ శిశువుల కోసం విద్యాలయాలు, శరణాలయాలు నిర్మించారని పేర్కొన్నారు. సత్య శోధక సమాజం ఏర్పాటు చేసి సామాజిక అంతరాలను, మూఢ విశ్వాసాలను నిర్మూలించడానికి కృషి చేశారన్నారు. విద్యార్థులు అంతా జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని బాగా చదివి ఉన్నత స్థాయి కి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటిన అప్పలరావుపేట ప్రైమరీ స్కూల్ విద్యార్థులు

### రెసిడెన్షియల్ పాఠశాలలకు నలుగురు ఎంపిక



నెక్కొండ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ మండలం అప్పలరావుపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పోటీ పరీక్షలలో ప్రతిభ చాటి రెసిడెన్షియల్ పాఠశాలలో నలుగురు విద్యార్థులు సీట్లు దక్కించుకున్నారు. బీసీ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ కు ఇటీవల ఐదవ తరగతిలో ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మొగసాని సుధాకర్ తెలిపారు. చెలుకలపల్లి రితిక టిఎస్ఆర్ఎస్ నెక్కొండలో, మద్ది శౌర్య సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ దుగ్గొండి లో, దలధుల రామకృష్ణ దళతుల సాత్విక్ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ,సంగెం లో సీట్లు పొందారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 10వ చాటి రెసిడెన్షియల్ పాఠశాలలో సీట్లు పొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభారాణి నూరజ్ శ్రీనివాస చారి, విద్యార్థుల తల్లిదండ్రులు యాకయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాల్టా చట్టానికి తూట్లు ముడుపుల ముసుగులో అధికారులు

### అడుగంటుకపోతున్న భూగర్భ జలాలు

కాటారం, ఏప్రిల్ 11, మేజర్ సూర్య న్యూస్: ఏరు,వాగు తేడా లేకుండా వాల్టా చట్టాన్ని బేఖాతరు చేస్తూ పంట పొలాలకు తీవ్ర నష్టం కలిగిస్తూ కాంట్రాక్టర్లు ఇసుకను తోడేస్తున్నారు. వాల్టా చట్టానికి వ్యతిరేకంగా అనధికారికంగా, అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారంగా వాల్టా చట్టానికి విరుద్ధంగా వాగులలో ఇసుక రవాణా చేస్తున్నారని దామరకుంట గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలో రోడ్లు, చెక్ డ్యాములు, చెరువు మత్తళ్లు నిర్మించే బడా కాంట్రాక్టర్లు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక, మట్టిని తరలిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం జాదురావుపేట చెరువు మత్తడి నిర్మాణం కాంట్రాక్టర్ దామెర కుంట - కటుకుపల్లి గ్రామాల మధ్యలో గల పెద్ద వాగు లో ఉండే ఇసుకను రాత్రి వేళల్లో టిప్పర్లదాల తరలిస్తున్నట్లు దామరకుంట రైతులు పేర్కొన్నారు. చెరువుమత్తడి నిర్మాణం లో భాగంగా గుత్తేదార్ దామరకుంట సమీపంలోని పెద్దవాగులో భారీ యంత్రాలతో ఇష్టం వచ్చినట్లు ఇసుకను తరలించడంతో వాగులో వేసిన బోర్లు పనిచేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, ఇలాంటి తవ్వకాల వలన భూగర్భ జలాలు అడుగంట పోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దామరకుంట-కటుకుపల్లి గ్రామాల మధ్యలో గల పెద్దవాగులో నుంచి కాంట్రాక్టర్లు ఇసుకను ఇష్టం వచ్చినట్లు తీయడం వలన ప్రాంతంలో ఉన్న పంట పొలాలకు, రైతులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయంపై శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్, తాసిల్దార్



కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కేతిరి రాజయ్య తెలిపారు.ఇసుక తరలింపు పై విచారణ చేపడుతామని, తోడేసిన ఇసుకను పరిశీలించి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపినట్లు రాజయ్య పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.



## యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

### గణపురం ఎస్ఐ రేఖ అశోక్



గణపురం రూరల్ ఏప్రిల్11 మేజర్ న్యూస్ సూర్య : ఈనెల 26న భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ కరే ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను గణపురం మండలో లోని నిరుద్యోగ యువతి యువకులు అవకాశాన్ని సద్వినియోగం చే సు కోవాలని ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు శుక్రవారం గణపురం మండలంలోని గాంధీనగర్ ,మైలారం గ్రామాల్లోని నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతి యువకులు ఈ నెల 15 లోగా గూగుల్ ఫామ్ క్యూఆర్ కోడ్ ద్వారా పేరు నమోదు చేసు కోవాలని ఎస్ఐ యువకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.



## గణపురంలో ఘనంగా పోషణ పక్షం కార్యక్రమాలు

గణపురం రూరల్ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య : గణపురం మండల కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఒకటి, ఐదు, నాలుగు అంగన్వాడి కేంద్రాల టీచర్లు దేవకమ్మ ఎన్ వి రమణ విజయలక్ష్మిల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు తల్లులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. పోషణ పక్షాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు ,తల్లులు కిశోర బాలికలు పాల్గొన్నారు.



## ఓయూ చరిత్ర విభాగ పరిశోధకుడు బానోతు మురళి కృష్ణకు డాక్టరేట్



నెక్కొండ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నెక్కొండ మండలం టేకులకుంట తండాకు చెందిన బానోతు మురళీకృష్ణ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి శుక్రవారం చరిత్ర విభాగంలో డాక్టరేట్ పిహెచ్డి పట్టాను అందుకున్నారు. మారుమూల గిరిజన తండాల్లో పుట్టి ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ నుండి చరిత్ర విభాగంలో ప్రొఫెసర్ అడపా సత్యనారాయణ పర్యవేక్షణలో 'టెంపుల్ కల్చర్ ఇన్ తెలంగాణ 800-1687 సి ఈ ఏ హిస్టారికల్ పెర్స్పెక్టివ్' అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు.వరంగల్ జిల్లా నెక్కొండ మండలం టేకులకుంట తండా గ్రామానికి చెందిన బానోతు అమీకి మంగ్య (స్వర్గీయ)దంపతుల కుమారుడు మురళీకృష్ణ చిన్నతనం నుండి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు. ఇంటర్, డిగ్రీ కూడా ప్రభుత్వ కాలేజీలో చదువుకున్నాడు, పీజీ ఓయూ క్యాంపస్ లో పూర్తిచేసి ఓయూలోనే పీహెచ్డీ ప్రవేశం పొంది డాక్టరేట్ సాధించారు. ఈ సందర్భంగా చరిత్ర విభాగ అధ్యక్షులు ప్రొఫెసర్ లావణ్య, ప్రొఫెసర్ ఇందిరా, డాక్టర్ అరుణ పరిపాటి, డాక్టర్ పి రమేష్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న మురళీకృష్ణను అభినందించారు.గిరిజన పేదరిక కుటుంబంలో జన్మించి కూడా పట్టుదలతో కష్టపడి చదువుకొని డాక్టరేట్ పొందడం పట్ల సంతోషంగా ఉందని మురళీకృష్ణ తెలిపారు.

### నూతన వధూవరుల ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు



గణపురం రూరల్ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన గంధం రేణుక విజేందర్ ల కుమార్తె శ్రీజ, ప్రశాంత్ ల వివాహ వేడుకలకు శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ పోలసాని లక్ష్మీనరసింగ రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు వైనాల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్య, శివరాత్రి గణేష్, మాజీ సర్పంచ్ ఓధాకర్, కాళ్ల రంగయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



గణపురం రూరల్ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య : గణపురం మండల కేంద్రంలో బీసీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ ,ప్రొబెల్ పాఠశాల కరస్పాండెంట్ ల్యాదల్ల కృష్ణ గౌడ్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండే రవి, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు దూడపాక దుర్గయ్య, కుర్రి స్వామినాథన్ రామగిరి సంపత్ దూడపాక శ్రీను, శ్రీకాంత్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం ఇచ్చేది కేంద్రమే



**- బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి స్వరూప**

**- మల్లంపల్లిలో స్వచ్ఛభారత్**

ములుగురూరల్, ఏప్రిల్ 11 ( మేజర్ న్యూస్ సూర్య ) : రాష్ట్రంలో పేదలకు ఇచ్చే ఆరుకిలోల రేషన్ బియ్యంలో కేంద్రం ఐదు కిలోలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ఒక్క కేజీ మాత్రమే ఇస్తోందని బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోతు స్వరూప అన్నారు. శుక్రవారం బీజపీ ప్రధాన కార్యదర్శి బైకాని మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మల్లంపల్లి మండల కేంద్రం, శ్రీనగర్ బూత్ లలో చలో గావ్ అభియాన్ -చలో బస్తీ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయం, తదితర ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గుగులోతు స్వరూప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు





వివరించాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులలో ఆర్థిక సంఘం నిధులు ఉన్నాయని, ఉపాధి హామీ పథకానికి సంబంధించి డబ్బులు కూడా కేంద్ర ప్రభుత్వమే ఇస్తోందన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద ప్రతీ మారుమూల గ్రామానికి వచ్చే రోడ్లు కేంద్రం నిధుల ద్వారా వేస్తున్నారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేస్తోందన్నారు. పీఎం కిసాన్ యోజన, ఆయుస్మాన్ భారత్, తదితర పథకాలు పేదప్రజలకు వరంగా మారాయన్నారు. బీజేపీ దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తోందననారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బొమ్మరాతి సారన్న, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దండిగ వెంకన్న, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్ గౌడ్, ములుగు మండల కార్యదర్శి మచ్చిక రవి, ప్రచార కార్యదర్శి గొట్టేముక్కల నరేష్ శర్మ, కొండ రమ, కందునూరి కార్తీక్, వంశీ, నరేష్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

### ఎస్ఐ రేఖ అశోక్



గణపురం రూరల్ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య : మద్యం సేవించి వాహనాల నడిపితే చర్యలు తప్పవని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ శుక్ర వారం ఒక ప్రకటన లో తెలిపారు. అతిగా మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతూ వాహనాల తనిఖీలో పట్టుబడిన గణపురం మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన పోలు రమేష్ కు భూపాలపల్లి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ , ఎన్ రామచందర్ రావు ఐదు రోజుల జైలు శిక్ష విధించారని మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి అదే విధంగా త్రిబుల్ రైడింగ్ మైనర్లు డ్రైవింగ్ చేసినట్లయితే వారికి పై శిక్షలు వర్తిస్తాయని హెచ్చరించారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



గణపురం రూరల్ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన ప్రాంగణంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారుఈ సందర్భంగా అణగారిన కులాల ప్రజల్లో విద్యా వ్యాప్తికి తన కృషిని కొనసాగించిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్ దూడపాక శ్రీనివాస్ రజనీకాంత్ సంపత్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ విద్యాభివృద్ధికి అంకురార్పణ చేసిన మహనీయుడు పూలే

**టేకుమట్లలో ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు**

**మాతృశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్**



టేకుమట్ల ఏప్రిల్ 11 మేజర్ న్యూ సూర్య : సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్య అభివృద్ధికి మొదటగా అంకురార్పణ చేసిన వేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని, భారత దేశంలో పూర్వ కాలంలో నిమ్న జాతి కులాల అభ్యున్నతికి ఎంతో పాటు పడి దళిత బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ , ఎస్టి ,బీసీ మైనారిటీ కులాలను చైతన్య వంతులను చేసి సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన సామాజిక విప్లవ జ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే అని మాతృశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం టేకుమట్లమండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య అద్యక్షతన మహాత్మా జ్యోతి రావు పూలే 198 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఆ మహనీయుని చిత్ర పటానికి మాతృశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దొంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే 11 ఏప్రిల్ 1827 న జన్మించాడని, నవంబర్ 28, 1890 న మరణించారని ఆయన తెలిపారు . మహాత్మ జ్యోతిబాపూలే బ్రతికినంత కాలం సామాజిక సమానత్వం కోసం పోరాడారని, బాల్యంలో అనుభవించిన దుర్భర జీవితం 19 వ శతాబ్దపు చీకటి రోజుల్లో బ్రాహ్మణీయ కులతత్వపు కోరల్లో చిక్కి శల్యమై పోతున్నా అణగారిన వర్గాలలో కుల నిర్మూలన దృక్పథాన్ని బోధించి అగ్రకులాల దోపిడీ వర్గానికి వ్యతిరేకంగా అట్టడుగు వర్గాల ప్రజలను సామాజిక విప్లవం దిశగా మేల్కొలిపిన తొలి సామాజిక విప్లవ చైతన్య స్ఫూర్తి మహాత్మా జ్యోతి రావు పూలే అని కొనియాడారు. మన భారత దేశంలో స్త్రీల విద్యాభివృద్ధికి మొదటగా అంకురార్పణ చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే ఆయన అన్నారు. మొట్టమొదటి సారి స్త్రీలకు పాఠశాలలను నెలకొల్పి తప బార్య అయిన సావిత్రి భాయి పూలే ను మొదటి ఉపాధ్యాయురాలిగా మార్చాడన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల బానీస బ్రతుకుల నుంచి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు . కరుడుగట్టిన సామాజిక కట్టుబాట్లను తీవ్రంగా వ్యతిరేకించి వాటి నిర్మూలనకు జీవితమంతా పరితపించాడని చెప్పారు. మన భారత దేశానికి ఆ మహనీయుడు చేసిన సేవలు మరువ లేనివని గ్రామ స్థాయి నుంచి నేటి యువత మహాత్మా జ్యోతి రావు పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి, కార్మిక శాఖ మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ , ఎం ఎస్ పి మండల అధ్యక్షులు పార్నంది బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు మాడుగుల వీరయ్య, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బొల్లెపల్లి శ్రీకాంత్, పాల్గొన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### సన్నాలకు 500బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ



జఫర్ గడ్, ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య: దేశంలో ఎక్కడ లేని విధంగా వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ సన్నాలకు 500 రూపాయల బోనస్ అందిస్తూ రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి లతో కలసి ఆయన ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా అందిస్తూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో 2320 రూపాయల పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. రైతులకు నష్టం కలగకుండా, కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని అన్నారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రైతులు సన్నధాన్యాన్ని పండించాలని పండించాలని తద్వారా రైతులకు బోనస్ అందుతుందని పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని అందించాలని నిర్ణయించడంతో ప్రభుత్వానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ రాజేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మంచాల ఎల్లయ్య, డిసిసి కార్యదర్శి అన్న బోయిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జారి రాజు, బిక్షపతి, కుల మోహన్రావు, ఎడ్ల వెంకటస్వామి, గాదెపాక సుధాకర్ బాబు, పెద్దిరెడ్డి, ఇల్లందుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూక్య సురేష్, ఇల్లందుల బాబు, అన్నెపు అశోక్, ఇల్లందుల మొగిలి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ కృష్ణమూర్తి, కుల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.



## రైతులు మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్11,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో వరలక్ష్మి గ్రామైక్య సంఘం, శివుని పెల్లిలో దివ్య దీప్తి, నమిలిగొండలో శ్రీసాయి, పాము నూర్ లో నవ్యశ్రీ,తాటికొండలో సాధన గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ఏపీఎం కడారి కుమారస్వామి, ఏవో చంద్రన్ కుమార్ ప్రారంభి ంచారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని పేర్కొన్నారు. రైతు పండించిన చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దని తెలిపారు.రైతు సన్నధాన్యాన్ని పండించుటకొరకు వారిని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం రు. 500 లు బోనస్ ను అందజేస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఏఈఓ లు రేష్మ కౌసర్, ఈశ్వరి, ప్రతిభ, శ్రావణి,మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్, పిఏసిఎస్ డైరెక్టర్ చట్ల యాకయ్య,మాజీ ఎంపీటీసీ పురుమాని రజాక్ యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు గొడుగు రాజయ్య,ఎడమ కట్టమల్లు ,పంచాయతీ కార్యదర్శి ఎదునూరి సత్యనారాయణ, తాటికొండ శివాలయం చైర్మన్ భేతి రత్నాకర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ పోకల లక్ష్మీనారాయణ, నాయకులు కత్తుల కట్టయ్య,దామోదర్, గొడిశాల యాదగిరి,గట్ల కొండల్ రెడ్డి,గట్ల మల్లారెడ్డి,లింగనబోయిన శ్రీనివాస్, కొంతం శ్రీనివాస్, పురమాని ఐలోని యాదవ్, కొడెపాక యాకయ్య, పోలెపల్లి సంపత్ రెడ్డి, యాదగిరి, వేణు,సీసీలు రజని,యాదగిరి,కుమార్,ఉమారాణి, మహిళా సంఘం సభ్యులు రజిని, స్రవంతి, శ్రీలక్ష్మి, యాకలక్ష్మి, ఉమ్మగోని సుమతి, మారపాక హైమ, అక్కినపల్లి సరిత, స్వప్న,లక్ష్మి, స్వరూప ,యమున,రమ, వసంత, లావణ్య, మహేశ్వరి, కవిత, సువర్ణ, స్వరూప, ప్రీతి, మాధవి, సంధ్య, కళ, రాజా, అనిత,భాగ్యలక్ష్మి, విజయ దేవి, తదితరులు పాల్గొన్నారు.



## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి, ఏప్రిల్ 11(మేజర్ న్యూస్ సూర్య):మండలంలోని కొలను పల్లి ఆరెగూడెం, జయరాం తండా(కె) గ్రామాలలో జై బాపు,జై భీమ్ జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు ఈ సందర్భంగా గ్రామాలలో మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోలతో గ్రామాలలో పాదయాత్ర చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవ మరువలేనిది అన్నారు ఆయన రచించిన రాజ్యాంగం తోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయి అన్నారు కేంద్రంలో బిజెపి సర్కార్ నియంతృత్వ పోకడలను కొనసాగిస్తుందని అన్నారు.డీలిమిటేషన్ తో దక్షిణాదిలో ఎంపీ సీట్ల ప్రక్రియకు తెరలేపిందని అందుకే రాజ్యాంగం పరిరక్షణ యాత్రలో ప్రజలకు కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరిస్తున్నామని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల సురేందర్ రావు, పాలకుర్తి దేవస్థానం కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు, మాచర్ల ప్రభాకర్,సమ్మయ్య,రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య,ఎండీ ఉస్మాన్, పాల్వంచ కోటేశ్వర్, ఎండి అఫ్రోజ్, ఐరెడ్డి ఎల్లారెడ్డి, గజ్జి శ్రీనివాస్, సూదుల నిఖిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.




# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ పక్వాడ

టేకుమట్ల ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో టేకుమట్ల మండల కేంద్రంలో ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి ముఖ్యదిగా హాజరై మాట్లాడుతూ పోషణ పక్వాడ కార్యక్రమం 2018లో ప్రారంభించడం జరిగిందని, ఇట్టి కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం రెండుసార్లు ప్రత్యేకంగా గ్రామ గ్రామాన జరుపుకోవడం జరుగుతుందని దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే మహిళల్లో, పిల్లల్లో, కిశోర బాలికలలో పోషకాహార లోపాన్ని, రక్తహీనతను, లోబర్త్ వేటు, మాతృ మరణాలను, శిశు మరణాలను తగ్గించుటకు తీసుకోవలసిన ఆహార వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించడం జరిగింది. పోషణ పక్వాడ ఉద్దేశాన్ని అన్ని గ్రామాలు జరుపుకుంటూ మండల స్థాయిలో ఈరోజు 5 శాఖల సమావేశం తో జరుపుకోవడం, తీసుకోవలసిన చిరుధాన్యాలతో వంటలను అందులో ఉండే పోషక పదార్థాలు విటమిన్స్ ప్రోటీన్స్ గురించి వివరించారు. గర్భం ధరించిన ప్రతి ఒక్కరూ ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ప్రతి నెల బరువు తీసుకుంటూ ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీ కావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ విజయ, సీసీ మంజుల 40 మంది అంగన్వాడి టీచర్లు, గర్భవతులు బాలింతలు పిల్లలు హాజరైనారు.









సూర్య



## తాటి చెట్టును ఢీకొని కారు దగ్ధం





ఇనుగుర్తి, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి నుండి తొర్రూర్ కు వెళ్తున్న ఓ కారు శుక్రవారం తెల్లవారుజామున సుమారు 3:30 నిమిషాల ప్రాంతంలో అదుపుతప్పి తాటి చెట్టును ఢీకొనడంతో అకస్మాత్తుగా మంటలు చిలరేగి కారు పూర్తిగా దగ్ధమైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొడకండ్ల మండలంలోని జీబి తండాకు చెందిన గూగులోత్ సుమన్ అనే వ్యక్తి శుక్రవారం తెల్లవారుజామున తన మిత్రుడిని అయిలయ్య బావి తండాలో దించి తిరిగి తొర్రూరు వెళ్తున్న క్రమంలో కత్వా చెరువు కట్ట వద్ద కారు అదుపుతప్పి తాటి చెట్టును ఢీకొనడంతో ఒకేసారి మంటలు చెలరేగాయి.అది గమనించిన గూగులోత్ సుమన్ తీవ్ర గాయాలతో పక్కనే ఉన్న పొలంలోకి వెళ్లిపోయాడు. అటుగా వెళ్తున్న స్థానికులు సంఘటనను గమనించి అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో ప్రమాదం జరిగిన వ్యక్తిని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

### - డిప్యూటీ డి.ఎం హెచ్ ఓ సుధీర్ రెడ్డి



దంతాలపల్లి ఏప్రిల్11( సూర్య న్యూస్) మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ ఓ సుధీర్ రెడ్డి పలు రిజిస్టర్లను పరిశీలించి అనంతరం ఆరోగ్య కేంద్రం వసతులను పరిశీలించారు,సందర్భంగా ఆయన మాట్లాడుతు, దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల స్టాక్ ను, ల్యాబ్ వివరాలు రోగులకు వైద్యం అందించే రూములను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండల తీవ్రత పెరుగుతుండడంతో ప్రజలకు ప్రజలకు వైద్యాన్ని సకాలంలో అందించాలని, వైద్యులకు సూచించారు, ప్రజలు వడదెబ్బ గురి కాకుండా ప్రజలు జాగ్రత్తల తీసుకోవాలన్నారు అస్వస్థత గురైన వారు ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, డాక్టర్ కవితలను ఆరోగ్య కేంద్రంలోని పలు వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది చలపతి రహిమాన్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## జాతీయ కార్యక్రమాలను ముందంజలో ఉంచాలి





### -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్

మహబూబాబాద్, ఏప్రిల్11, మేజర్ న్యూస్ (సూర్య)జాతీయ కార్యక్రమాలను జిల్లాను ముందంజలో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్యారోగ్య శాఖ కార్యాలయం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, హెల్త్ సూపర్వైజర్స్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం, అసంక్రమిత వ్యాధులు, విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం,ట్యూబర్ క్లోసిస్, లెప్రసీ, హెచ్ఐవి ఎయిడ్స్, కార్యక్రమాలను ముందంజలో ఉంచాలని హెల్త్ స్టాఫ్ అందరూ వేసవికాలంలో ప్రతి సెంటర్లో , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓ ఆర్ ఎస్ కార్నర్స్ సమకూర్చుకోవాలని, మందులను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ సారంగం, డిపిఎం నీలోహన, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె.వి రాజు, గీత, డిడియం సౌమిత్,రాజ్ కుమార్, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ,సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమసమాజ స్ఫూర్తిదాత మహాత్మా జ్యోతిరావు పూలే



### రిటైర్డ్ ఎంఈఓ చీర బిక్షపతి

గూడూరు ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ (సూర్య): శుక్రవారం రోజున మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీర బిక్షపతి రిటైర్డ్ మండల విద్యాధికారి హాజరై పూలమాల అలంకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలో 1827 ఏప్రిల్ 11న పూలే జన్మించాడని జ్యోతిరావు పూలే నమ్మిన సిద్ధాంతం విద్య లేనిదే వికాసం లేదు. వికాసం లేనిదే పురోగతి లేదు పురోగతి లేనిదే ఆర్థిక ప్రగతి లేదు ఆర్థిక ప్రగతి లేనిదే అణగారిన వర్గాల పురోగతి పాలయ్యారు అన్ని అనర్థాలకు కారణం విద్య లేకపోవడం అని చాటిన మహనీయుడు జ్యోతిరావు పూలే. బడుగు బలహీన వర్గాలు బానిసలుగా ఉండడానికి కారణం అగ్రకుల దోపిడి అణచివేత వివక్షతను అర్థం చేసుకోకపోవడం అందుకు గల కారణం చదువు లేకపోవడమే అని గ్రహించాడు అని సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నాంది రామయ్య నివాళులు అర్పించి ఎస్సీ ఎస్టీ సంఘం డైరీని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ అణగారిన వర్గాల పై ఆగ్రకుల దోపిడీ అణచివేత వివక్షలను నిర్మూలించాలని కంకణం కట్టుకొని అంటరాని వారికి మరియు బాలికల కొరకు పాఠశాలలను స్థాపించిన మొదటి వ్యక్తి పూలే ఇలా అగ్రకులాల వ్యతిరేకతతో అణగారిన వర్గాలకు విద్యనందిస్తున్న క్రమంలో భయపడ్డా ఆగ్రకులస్తులు ఆయన తండ్రి చేత కుటుంబం నుండి బహిష్కరింపజే షారని అయినప్పటికీ పూలే బాధపడకుండా ధైర్యంతో పట్టుదలతో మరింత ముందుకు వెళ్లి తన భార్య సావిత్రిబాయి పూలే సహకారం తో ఆగ్రకుల వ్యతిరేక పోరాటాలని నేర్పించారు. పూలే ఒక జాతి మరొక జాతిపై పెత్తనం కొనసాగిస్తున్నంత కాలం దేశం బాగుపడదని చెప్పారు సమాజంలో కులపరమైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధార పోసిన మహాత్ముడు పూలే అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మోకాళ్ళ వెంకన్న ,మండల అధ్యక్షులు చుంచ బాలయ్య, వికలాంగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర బిక్షపతి ,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సింగూడాల వీరస్వామి ,ఎలక్ట్రికల్ ఏఈ గూడూర్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి ఉత్సవాలు



ఆత్మకూరు , ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ (సూర్య):ఈరోజు అనగా ఏప్రిల్ 11శుక్రవారం రోజున స్త్రీలకు వితంతువులకు బడుగు బలహీన వర్గాలకు విద్యా వికాసం కోసం మరియు పురుషులతో పాటుగా స్త్రీలకు సామాన హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల చిత్రపటానికి పూలమాలలతో పండ్ల పంపిణీ స్వీట్ల పంపిణీ చేసుకొని జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు మాట్లాడుతూ స్త్రీలకు వితంతువులకు చదువుతోనే వికాసం అని గుర్తించిన జ్యోతిబాపూలే గారు ఈ దేశంలోనే మొట్టమొదటి విద్యాలయాలను స్థాపించి చదువు నేర్పించారు అన్నారు. ఆనాడు అగ్రవర్ణ బ్రాహ్మణుల ఒత్తిళ్ళకు భయపడి ఈ విద్యాలయాలలో బోధించుటకు ఎవరు ముందుకు రాకపోయేసరికి మహాత్మా జ్యోతిబాపూలే గారు తన భార్య సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పించి తన పాఠశాలలోనే బోధకురాలుగా నియమించారన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకుంటూ విద్యను బోధించేవారన్నారు. అలాంటి మహనీయుల జీవిత చరిత్రను మనందరం తప్పక తెలుసుకొని ఉండాలని అలాంటప్పుడే ఈ జీవితాలకు సరైన సార్థకత అన్నారు. బహుజన ఉద్యమకారులు పెరుమాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పూలే రచించిన "గులాంగిరి "పుస్తకం ప్రతి ఒక్కరూ చదివి ఆనాటి పరిస్థితులను అర్థం చేసుకోవాలని ఉద్బోధించారు. కాంగ్రెస్ నాయకులు తిరుమలగిరి గ్రామ మాజీ ఉప సర్పంచ్ మిర్యాల కుమారస్వామి మాట్లాడుతూ ఆనాటి స్థితిగతులు అన్వయించుకున్న మహాత్మ పూలే గారు "సత్యశోధక్ సమాజ్ "అనే సంస్థను స్థాపించి అందులో వితంతువులను ఒంటరి మహిళలను భాగస్వామ్యులగా చేసినారన్నారు. టిఆర్ఎస్ నాయకులు మాజీ రైతు కోఆర్డినేటర్ భాష బోయిన సాగర్ మాట్లాడుతూ ఈ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే గారి జయంతి రోజు మాత్రమే అన్నారు. సావిత్రిబాయి పూలే పుట్టినరోజులు "టీచర్స్ డే" గా జరుపుకోవాలని అన్నారు

# మహిళలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి...





### అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టిక ఆహారం. ఐసీడీఎస్ సూపర్వైజర్ హేమలత..

నడికూడ మండల కేంద్రంలోని 4 వ అంగన్వాడి సెంటర్ లో నిర్వహించిన పోషణ పక్షంలో భాగంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ హేమలత మాట్లాడుతూ ప్రతి బిడ్డకి మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతతో పాటు పిల్లలకి స్థానిక ఆహార పదార్థాలు, చిరుధాన్యాలతో వివిధ వంటకాలను తయారు చేసి అన్ని రకాల పోషకాలు అందేలా చూడాలని తల్లులకు సూచించడం జరిగింది. అర్హులైన ప్రతి గర్భిణి, బాలింత, ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరూ అంగన్వాడీ కేంద్రానికి విచ్చేసి పౌష్టికాహారం తీసుకొని రక్తహీనతలేని వారిలా ఆరోగ్యంగా జీవించాలని, చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే హ్యాండ్ వాష్ పరిశుభ్రత గురించి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నారగాని అనిత, దుప్పటి సంపూర్ణ, దుప్పటి కళావతి, దుప్పటి వినోద, ఆయాలు శాంత, రజిత ఆశా వర్కర్ శారద తల్లులు ప్రతిభ , సుప్రియ, రవళి పాల్గొన్నారు.

## భీమారంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి ఉత్సవాలు.

హసన్పర్తి, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ (సూర్య). నగర పరిధిలోని భీమారంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిఆర్ఎస్ జిల్లా నాయకుడు సంఘాల విక్టరీ బాబు మాట్లాడుతూ.. భారత దేశ చరిత్ర కులవ్యవస్థతో లోతుగా ముడిపడి ఉందన్నారు. ఈ కఠినమైన సామాజిక నిర్మాణాన్ని ప్రశ్నించిన అనేక మంది నేతలలో మహాత్మా జ్యోతిరావు పూలే ఒక ప్రముఖ వ్యక్తినీ కొనియాడారు. కేవలం వివక్షను ఎదిరించడమే కాకుండా, సామాజిక న్యాయ ఉద్యమాలకు పునాది వేసి, కులం, సంఘర్షణ, సిద్ధాంతాలపై ఆయన చూపిన దృక్పథం విప్లవాత్మకమైనది. ఆయన పోరాటం కేవలం అసమానతను నిరసించడానికి మాత్రమే కాదు, సమానత్వం న్యాయంపై ఆశయాన్ని నిర్మించేందుకు కూడా సాగిందన్నారు. విద్యకు ప్రాముఖ్యత ఇవ్వడంలో బాగంగా ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే కి ముందుగా విద్యాభ్యాసం కావించి ఆమె సహకారంతో, బాలికల కోసం దేశంలోని మొట్టమొదటి పాఠశాలను స్థాపించినట్లు తెలిపారు. ఆయన



పాఠశాలలు దళితులకు, స్త్రీలకు విద్యను అందించాయనీ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో, బండి రజినికుమార్, జెట్టి రాజేందర్, చుంచు రాజేందర్, మేకల రాజు (సోమిడి రాజు) తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సామాజిక సమానత్వం సాధ్యం

### హన్మకొండలో బీసీల కోసం పూలే భవనం ఏర్పాటు చేయాలి. లివడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు

హసన్పర్తి, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ (సూర్య).
విద్యతోనే జీవితాల్లో సుస్థిరమైన మార్పులు సాధ్యమవుతాయన్న ఆశయంతో పోరాడిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా మనమంతా కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. శుక్రవారం జ్యోతిబా పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన హన్మకొండలోని ములుగు రోడ్డు వద్ద గల మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఒకనాటి కుల, వర్ణ వ్యవస్థల వల్ల దళితులు, బడుగు, బలహీన వర్గాలు తీవ్ర వివక్షతకు గురయ్యారని, అలాంటి సమాజంలో 1827లోనే బడుగు బలహీన వర్గాల, మహిళల అభ్యున్నతికి పూలే చేసిన కృషి



అపూర్వమన్నారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్య కోసం వారు చేసిన కృషి అందరికీ ఆదర్శనీయమన్నారు. జ్యోతిబా పూలే జయంతి రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని, హన్మకొండ నగరంలో బీసీల కోసం పూలే భవనం ఏర్పాటు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మరియు జిల్లా నాయకులు డా. చిర్ర రాజు, బోనగాని యాదగిరి గౌడ్, తంగళ్ళపల్లి రమేష్, అరేగంటి నాగరాజు, వల్లల జగన్, జనగాం శ్రీనివాస్, ఏరుకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ లచ్చయ్యను పరామర్శించిన తహసిల్దార్ సైదులు

మరిపెడ,ఏప్రిల్ 11,మేజర్ న్యూస్(సూర్య):ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్టు జిన్నా లచ్చన్నను మరిపెడ తాసిల్దార్ డి సైదులు శుక్రవారం పరామర్శించారు. మరిపెడ మండల కేంద్రంలోని ఎస్బిఐ వద్ద ఈనెల 9వ తేదీన జరిగిన ప్రమాదంలో జర్నలిస్టు లచ్చన్నకు ఎడమ భుజం విరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ అబ్బాయి పాలెం లోని లచ్చయ్య స్వగృహంలో పరామర్శించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన మేరకు విశ్రాంతి తీసుకొని పూర్తిగా కోలుకున్నకే ప్రజా సమస్యల పోరాటం జర్నలిస్టుగా కొనసాగించాలని సూచించారు. ఆయన వెంట ఆర్య శరత్ చంద్ర ఉన్నారు.



### రోడ్లపైనే వరి ధాన్యం ఆరబోత







తరిగొప్పుల ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల మండలంలోని అన్ని గ్రామాలలో పంట పొలాల్లో ఇటీవల వరి కోతలు కోసి రోడ్లపైనే ధాన్యాన్ని ఎండబెట్టి విధానంలో రైతులు ఇష్టానుసారంగా వరి ధాన్యాన్ని రోడ్లకి ఇరువైపులా ఆరబోయడంతో ప్రమాదాలకు నిలయంగా మారుతున్నా ఇటీవల వరి కుప్పలను ఢీకొని ప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేకం ఉన్నాయని వాహనదారులు పాదచారులు అన్నారు తరిగొప్పుల మండలంలోని గ్రామాల నుండి పక్క గ్రామాలకు వెళు తుండగా రోడ్ల వెంబడి మొత్తం వారి ధాన్యం ఆరబోయడంతో వాహనాదారులకు ఇక్కట్లు తప్పడం లేదని వాహనదారులతోపాటు పద చారులు తో పాటు పలు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు గతంలో వరికుప్పలను ఢీకొని ప్రాణాలు పోయినా కూడా ఏ ఒక్క అధికారులు స్పందించకపోవడం శోచనీయమని పలువురు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వరి ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయకుండా చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు గ్రామ ప్రజలతో పాటు మండల ప్రజలు కోరుతున్నారు

### పూలే ఆశయాలను కొనసాగించాలి:



గ్రేటర్ వరంగల్ 5వ డివిజన్ లోని హనుమాన్ నగర్ ఫేజ్-1 కాలనీలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టిఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి సంఘ సంస్కర్త, సామాజిక వేత్త మహాత్మ జ్యోతి రావు పూలే 198 వ జయంతి సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యాభివృద్ధి కోసం విశేష కృషి చేసిన గొప్ప మానవావాది పూలె అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొట్ల మనోహర్, శ్రీనివాస్, కుమార్ రెడ్డి,చిర్ర శ్రవణ్, రాజ్ కుమార్, వెంకటేష్, రాజలింగం, రవి కిరణ్, సాయి కృష్ణ, నరేశ్,రాము, మొట్ల మనోహర్, శ్రీనివాస్, కుమార్ రెడ్డి, చిర్ర శ్రవణ్, రాజ్ కుమార్, వెంకటేష్, కృష్ణ, నరేశ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 12 ఏప్రిల్ 2025

## వడగళ్ల వర్షానికి పంట నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు



నర్సంపేట, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట సబ్ డివిజన్ లో రెండు రోజుల క్రితం కురిసిన వడగళ్ల వర్షానికి పంట నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి అని డిమాండ్ చేస్తూ నర్సంపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా చేసిన వరంగల్ జిల్లా తెలంగాన రైతు సంఘం కమిటీ. ఈ ధర్నాలో పాల్గొన్న తెలంగాన రైతు సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతు రెండు రోజుల క్రితం నర్సంపేట సబ్ డివిజన్ లో కురిసిన వడగళ్ల వర్షానికి 100లాది ఎకరాల్లో చేతికి వచ్చిన వరి, మొక్కజొన్న, పంటలు దెబ్బతిన్నాయని, పొట్టదశలో ఉన్న వరి పంట పూర్తిగా దెబ్బ తిన్నదని, వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు ఆర్ధికంగా నష్టపోయారని, వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను, వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో సర్వే జరిపించి పంట దెబ్బతిన్న ప్రతి ఎకరాకు రూ50000/నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు . ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాన రైతు సంఘం వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కోరబోయిన కుమారస్వామీ, నాయకులు జినుకల చంద్రమౌళి, లక్క రాజు నర్షిమరాములు, కార్తీక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దాహం తీర్చడానికే చలివేంద్ర ఏర్పాటు

### - సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర,ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి



మరిపెడ,ఏప్రిల్ 11,మేజర్ న్యూస్(సూర్య):వేసవిలో బాటసారులు, ప్రయాణికుల దాహం తీర్చడానికే చలివేంద్ర ఏర్పాటు చేసినట్లు జన వికాస సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర,ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి అన్నారు. శుక్రవారం మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలోని మర్రిగూడెంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో అలువాల సాయి దీపక్ తాత భద్రయ్య జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజు ఎండల తీవ్రత అధికమవుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. గ్రామాలలో జన వికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అలువాల యాదగిరి, దుస్స బాబు,భాస్కర్, అజయ్ కుమార్,నాగు, శ్రీనివాస్,సంస్థ సహా ఆర్డినేటర్ జజ్జూరి వాణి, డోనికేన ఉపేంద్ర,గ్రూప్ సభ్యులు ఉష,సమ్మక్క, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# డి పి హెచ్ ఎన్ ఓ పై చర్యలు తీసుకోవాలి

### డి పి హెచ్ ఎన్ ఓ పై చర్యలు తీసుకోవాలి

### బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

నర్సంపేట, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ (సూర్య):వరంగల్ డిఎంహెచ్ ఓ ఆఫీసు లో ఇంచార్జీ డి పి హెచ్ ఎన్ ఓ గా విధులు నిర్వర్తించిన సమయంలో అవినీతికి పాల్పడి నిబంధనలకు విరుద్ధంగా ఆశాల నియమాకాలు చేపట్టిన డి పి హెచ్ ఎన్ ఓ పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్య శారద కి వినతి పత్రం ఇచ్చారు . ఈ సందర్భంగా యువరాజు మాట్లాడుతూ కొత్తగా ఆశలను రిక్రూట్ చేసుకోవాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ గ్రామానికి ఆశా కార్యకర్త అవసరం ఉంటే స్థానికంగా నివాసం ఉంటూ ఆ ఊరి కోడలు అయ్యుండి గ్రామ సభ తీర్మానం లేదా హెల్త్ కమిషనర్ నుండి నోటిఫికేషన్ విడుదల చేసి జిల్లా కలెక్టర్ ద్వారా నియామకాలు చేపట్టాలి తప్ప ఎవరికి తెలియకుండా దొంగ చాటుగా అవినీతికి పాల్పడి నోడల్ ఆఫీసర్ల ద్వారా సమాచారాన్ని సేకరించి నాన్ లోకల్ వ్యక్తులను తీసుకోవడం సరికాదని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఇలా నిబంధనల విరుద్ధంగా 20 మంది ఆశాలను నియమాకాలు చేసిందని ఒక్కొక్కరి దగ్గర నుండి లక్ష రూపాయల వరకు



డబ్బులు వసూలు చేశారని ప్రత్యేక జిల్లా అధికారిని కేటాయించి లోతుగా విచారణ చేస్తే ఇంకా అనేక విషయాలు బయట పడతాయని తెలిపారు.

# ప్రజా భవన్ ఎదుట మాజీ సర్పంచుల అర్ధ నగ్న ప్రదర్శన..





### ప్రజా భవన్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచ్ లు..

నడికుడ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ గ్రామ ప్రథమ పౌరుల ఆత్మహత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని. గత ప్రభుత్వ ఒత్తిళ్ళ వలన గ్రామ అభివృద్ధి కోసం చేసిన పనుల బిల్లులు చెల్లించక



పదవి కాలం ముగిసి ఏడాదిన్నర గడుస్తున్నా ప్రస్తుత ప్రభుత్వం బిల్లులు చెల్లించక మాజీ సర్పంచులకు మొండి చేయి చూపిస్తుందని చేసిన పనుల బిల్లులు తక్షణమే ప్రభుత్వం చెల్లించాలి అని నడి కూడ మాజీ సర్పంచ్ రవీందర్ రావు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ ప్రజా భవన్ లో సర్పంచ్ల బిల్లులు చెల్లించాలని మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు అర్పించి ప్రగతి భవన్ ఎదుట అర్ధనగ్న ప్రదర్శన చేసి కమిషనర్ దివ్య జ్యోతి మరియు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి సర్పంచ్ల సంఘం అధ్యక్షులు యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 18 నెలల నుండి కాంగ్రెస్ ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ కు మరియు పంచాయతీరాజ్ కమిషనర్ కి బిల్లులు చెల్లించాలంటూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అయినా ఇప్పటివరకు మా గోడును పట్టించుకుంటలేరని శుక్రవారం శాంతియుతంగా ప్రజా భవన్ ముందు అర్ధ నగ్న నిరసన తెలియజేస్తుంటే మమ్ములను ఒక తీవ్రవాదుల్లాగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం జరిగింది ఇదే నా ప్రజా పరిపాలన సర్పంచులు అభివృద్ధి పనుల కోసం అప్పులు తెచ్చి కుటుంబాలు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ఇదేనా ప్రజా పాలన అని హనుమకొండ జిల్లా నడి కూడ మండల సర్పంచ్ వూర రవీందర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల మాజీ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి



### ఎంపీడీవో గుండె బాబు

కమలాపూర్ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య :- ఎండలు ముదురుతున్న నేపథ్యంలో రూరల్ వాటర్ శానిటేషన్ అధికారులతో ఎంపీడీవో గుండె బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో వేసవి కాలం దృష్ట్యా మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి నెల 1వ, 11వ, 21వ తేదీలలో ప్రజలకు అందించే మంచినీటి ట్యాంకులన్నీ తప్పనిసరిగా శుభ్రం చేయించాలని కోరారు. మంచినీటి సరఫరా పైప్ లైన్ మరమ్మత్తులు వెంటనే పూర్తి చేసి ఎక్కడ లీకేజ్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంచినీటి సమస్య ఏర్పడితే వెంటనే పంచాయతీ కార్యదర్శులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రూరల్ వాటర్ శానిటేషన్ డి ఈ బాలరాజు, ఏ ఈ లక్ష్మీపతి, పంచాయతీ కార్యదర్శి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా విద్యకు మార్గదర్శకులు మహాత్మా జ్యోతిరావు పూలే

- కుల వ్యవస్థ నిర్మూలన కోసం అనేక పోరాటాలు చేసిన ఘనత పూలే ది
- ఈ దేశం కోసం తమ జీవితాన్నే దారబోసిన పుణ్య దంపతులు
- ప్రతి ఒక్కరు వారిని ఆదర్శంగా తీసుకోవాలి
- యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూడ శ్రీకాంత్



కమలాపూర్ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య :- చదువు లేక వెట్టిచాకిరీ చేస్తూ జీవనం సాగిస్తున్న మహిళలకు ఆత్మ గౌరవంతో తలెత్తుకునేలా ప్రత్యేక పాఠశాలను నెలకొల్పి మహిళలకు విద్యను అందించిన ఘనత మహాత్మ జ్యోతిరావు పూలే ది అని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూడ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలనే లక్ష్యంగా అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఈ సమాజంలో మహిళలు విద్యకు దగ్గర అవ్వాలనే సంకల్పంతో అసమానతను ప్రోత్సహించే ఈ సామాజిక దురాచారాలన్నింటినీ చూసి ఎలాగైనా మహిళలకు విద్యను అందించాలనీ నిర్ణయం తీసుకుని 1848 పూణే లో మొదటి బాలికల పాఠశాలను నెలకొల్పారని కొనియాడారు. ఆనాడు శిశు హత్య నివారణ రేటు తగ్గించడానికి 1863 లో శిశు హత్య నివారణ కేంద్రాన్ని ప్రారంభించారు అని తెలిపారు. ఇలా దేశం కోసం పూలే దంపతులు అనేక ఉద్యమాలు చేశారని పేర్కొన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి యువజన కాంగ్రెస్ ముందుకు సాగుతుందని అన్నారు. మహనీయుల ఆశయాలను పరిగణనలోకి తీసుకునే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ రిజర్వేషన్ల పెంపు,ఎస్సీ వర్గీకరణ చేసి ఈ వర్గాల ప్రజలు చదువుతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఆడేపు శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు చేరాల రోహిత్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాలసాని రమేష్ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, బొల్లం రాజిరెడ్డి, కిన్నెర కృష్ణమూర్తి, మారేపల్లి మహేష్, పాక చంద్రమౌళి, రమేష్, మిల్కూరి అరవింద్, మొగిలిచర్ల శ్రీనివాస్, వైనాల వంశీ, మొండేద్దుల నాగరాజు, శ్రీధర్, మాట్ల రాజేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



గూడూరు ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని అయోధ్య పురం తంగళ్ళపల్లి లక్ష్మీనారాయణ ఇటీవలే మరణించగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవ్ పెద్ది రమేష్ చందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వంకలోత్ కొమ్మలు నాయక్ లు మృతుని ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలతో నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలోగూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్. చంటి స్వామి. గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. మండల కాంగ్రెస్ నాయకులు పంజరబోయిన శ్రీను. గాజుల గట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి..




### ఎంపీ ఓ కు సమ్మె నోటీస్ అందజేసిన పంచాయతీ ఉద్యోగులు

నడికుడ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో గ్రామపంచాయతీ ఉద్యోగులకు మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న అన్నారు. శుక్రవారం నడికుడ మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి రవికి జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఉద్యోగులు సమ్మె నోటీస్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల యూనియన్ అధ్యక్షులు మామిండ్ల రమేష్ మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు శంకర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో పని చేస్తూ గ్రామాలలే నమ్ముకొని కరోనా డెంగ్యూ మలేరియా వంటి విపత్కర పరిస్థితిలో సేవలు చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పంచాయతీ సిబ్బంది పట్ల గత ప్రభుత్వం 80 శాతం మంది దళితులు వీరిని బానిసలుగా చూడాలని గత ప్రభుత్వం జీవో నెంబర్ 51 ని తీసుకొచ్చి మల్టీపర్పస్ వర్కర్ విధానం ద్వారా అనేక ఇబ్బందుల పాలు చేస్తున్నదని ఈ విధానం వల్ల రాష్ట్రంలో 200 మంది కార్మికులు చనిపోయిన గత ప్రభుత్వం పట్టించుకోకపోగా ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా అనేకసార్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి అధికారులకు విన్నవించినప్పటికీ సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల ప్రతినెల వేతనాలు వచ్చే పరిస్థితి లేకుండా చాలా ఇబ్బందుల పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి స్వయంగా గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల చెల్లింపులు చేస్తానని ప్రభుత్వ ఉద్యోగుల వలే వేతనాలు చెల్లిస్తానని చెప్పినప్పటికీ మార్చి పూర్తయిన కూడా అది అమలుకు నోచుకోలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పంచాయతీ సిబ్బందికి మెడకు ఉరితాడు లాగా బిగించబడ్డ ఈ 51 జీవోను తక్షణమే సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కల్పించాలని అందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ మంత్రిగారికి అనేకసార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేదని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపి యూనియన్ నాయకులతో చర్చలు జరిపి న్యాయం చేసి నిరవేదిక సమ్మెకు పోకుండా చేయాలని లేనియెడల రాష్ట్రంలో ఈనెల 19 తర్వాత ఏ రోజు నుండైనా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెను చేపడుతామని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కారో బార్లు భాస్కర్ సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి







- రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు
- అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
- ఎమ్మెల్యే ను సన్మానించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి

కమలాపూర్ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య :- రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కోరారు. శుక్రవారం కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మిల్లర్లు కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకే బోనస్ ఇస్తామని చెప్పడం సరికాదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా అన్ని రకాల వడ్లకు 500 బోనస్ ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాతావరణ పరిస్థితులు చూస్తే వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. సాగునీరు విడుదల కోసం అధికారులతో మాట్లాడినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపత్ రావు, వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి, పిఎసిఎస్ డైరెక్టర్ సత్యనారాయణ రావు, మాజీ జెడ్పిటిసి నవీన్, మాజీ ఎంపీపీ లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ ను సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

పాలకుర్తి ఏప్రిల్ 11మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రానికి తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం నాగేశ్వర చారి ని పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు మరియు బి. ఆర్ యస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి నాయకులు కటారి పాపారావు, భానోత్ మహేందర్ నాయక్,గుగ్గిళ్ల యాకయ్య, సురేష్ నాయక్, దొంతమల్ల గణేష్, ఎండి వహీద్, జీడి మనోహర్ కత్తుల యాకయ్య, రాజు మహమ్మద్, ఎడవెల్లి చిన్న రమేష్, ఎండి యాకూబ్, కారుపోతుల చిన్న వెంకన్న, కారుపోతుల పెద్ద వెంకన్న, కమ్మగాని వెంకటేశ్వర్లు, బానోత్ వెంకట్, పసుల వెంకటేష్, ముత్తోజు రామ్, కందుకూరి రాజేంద్ర చారి, దారావత్ ప్రవీణ్ మరియు తదితరులు ఉన్నారు.



## అఖిల భారత కిసాన్ సభ జండా ఆవిష్కరణ



పాలకుర్తి ఏప్రిల్ 11మేజర్ న్యూస్ (సూర్య) అఖిల భారత కిసాన్ మహాసభ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య జెండా ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ మహిళలను అఖిల భారత కిసాన్ మహాసభ సంస్థతో అనుసంధానంగా పనిచేయాలని 16వ సమావేశంలో తంజావూరులో 26 ఏప్రిల్ నుండి మే 1959 న ఒకరోజు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు అన్నారు .ఇట్టి మహాసభలో మహిళా నాయకురాలు కమలాదేవి చేటోపాధ్యాయ అధ్యక్షతన మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని తీర్మానీ ణించబడింది అని పేర్కొన్నారు.మొదట భూమి హక్కుల కొరకు ఉద్యమాలు కొనసాగినాయి. 2014లో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూసేకరణ చట్టానికి వ్యతిరేకంగా పోరాటం విజయవంతంగా కొనసాగింది తెలిపారు .ఇందులో 86 సంస్థలు కలిసి పాల్గొన్నాయి. జంతువుల వ్యాపారాన్ని నిషేధించాలని ముసుగులో దళితుల, పైన మైనారిటీ మతపురమైన ప్రతిపాదికన అనేక దాడులు జరగగా వాటికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగినాయి అని అన్నారు. భారతదేశంలో కార్మికులు, కర్షకులను ఐక్యంగా కలిసి పోరాటాలు సాగించాలని లక్ష్యంతో అఖిలభారత కిసాన్ మహాసభ పోరాటాలు సాగిస్తూ వస్తున్నది అన్నారు.కార్యక్రమంలో రైతులు బెల్లి సంపత్, పనికిర భాస్కర్, పనికిర రాజు, నాయినీ శ్రీనివాస్, మామిడాల సోమయ్య, పొన్ను సోమనర్సయ్య, జ్యోతి సోమనాథం, తోటకూరి నరసయ్య , తోటకూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో గావ్ ఛలో బస్తి ఛలో కార్యక్రమం పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి



పాలకుర్తి ఏప్రిల్ 11మేజర్ న్యూస్ (సూర్య)భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా జిల్లా పార్టీ పిలుపుమేరకు పాలకుర్తి మండల కేంద్రంలో గావ్ ఛలో,బస్తీ ఛలో కార్యక్రమం ఇంచార్జ్, పార్టీ పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా పాలకుర్తి పట్టణంలో పురాతనమైన శివాలయములో పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేయడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ గారు కరోనా కాలం నుంచి నేటివరకు గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం పేరుతో ఐదు కేజీల బియ్యం ఒక్కరికి చొప్పున పంపిణీ చేస్తున్న సందర్భంగా రేషన్ షాపులకు మోడీ గారి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది.కేంద్ర ప్రభుత్వ%శీ% గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధుల కేటాయింపుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పాలకుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది.

రాజీవ్ యువ వికాసం అర్హులైన పేద, ప్రజలకే అందేలాగా చూడాలని ఎంపీడీవో ను కలసి తెలియజేయడం జరిగింది. రైతుల సమస్యలను పరిష్కారం చేసేలా చూడాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ను కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధులు చింత సృజన్, కడుదుల నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు,కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్,వన్ నేషన్, వన్ ఎలక్షన్ కన్వీనర్,మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, వినయ్, మహేష్ పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు..





కేసముద్రం ,ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ (సూర్య): మండల కాంగ్రెస్ పార్టీ, ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ,బీఆర్ఎస్, బిజెపి,సీపీఎం, బీసీ జాక్ ఆధ్వర్యంలో వేరువేరుగా ఎంసీపీఐ యు, ఏఐసీటియు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ, జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయా పార్టీలు, సంఘాల నాయకులు మాట్లాడుతూ..ఆధునిక యుగంలో కుల నిర్మూలన ఉద్యమానికి బీజం నాటిన సామాజిక విప్లవ యోధుడు,సత్యశోధక సమాజ్ వ్యవస్థాపకుడు, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అనే సామాజిక భావనను పెంపొందించిన దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,సీనియర్ నాయకులు బండారు దయాకర్, డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి,వేముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిదురాల వసంతరావు, మహమ్మద్ అయుబ్ ఖాన్,పోలేపాక నాగరాజు,మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న, దామరకొండ ప్రవీణ్ కుమార్, పోలేపల్లి వెంకట్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్,పోకల శ్రీనివాస్, ఎండీ తాజొద్దీన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ వెంకన్న,తరాల సుధాకర్,ఎండీ రషీద్ ఖాన్,సారయ్య, చెడుపల్లి ఎలేందర్,శేఖర్ రెడ్డి,మద్ది శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, బనిశెట్టి వెంకటేష్, కనుకుల రాంబాబు,షేక్ ముజ్జు,ఆంగోత్ బాల, వెంకన్న, మల్లయ్య,ప్రభు, బాల్మోహన్,శ్రీను,అనిల్, అరుణ్,హరి కృష్ణ, పందుల సారయ్య, చెడిపల్లి ఎలేందర్, సామల నరసయ్య, మార్తినేని పాపారావు,గొడిశాల వెంకన్న, సట్ల నరసయ్య, చాగంటి కిషన్, జల్లే జయరాజ్, సోమారపు ఎల్లయ్య, వల్లందాసు రవి, మోడెం వెంకటేశ్వర్లు, నీరుటి జలంధర్, వేల్పుగొండ సావిత్రి,బండి దుర్గయ్య, ఉప్పునూతల రమేష్, రామడుగు వెంకటాచారి, బోగోజు నాగేశ్వర చారి, గాంతి వెంకట్ రెడ్డి,బోనగిరి ఉపేందర్, పైండ్ల శ్రీనివాస్, నీలం దుర్గేష్, జాటోత్ హరీష్ నాయక్, సట్ల వెంకన్న, కమటం శ్రీనివాస్, కొలిపాక వెంకన్న, మామిడాల శ్రీనివాస్, పోకల శ్రీనివాస్, కంచ వెంకన్న, సూరయ్య, వీరన్న, వెంకన్న, సమ్మయ్య, హనుమ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డి. రాజు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, మైసయ్య, రాజు,మున్ని,యాదగిరి, రవి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారుడుమహాత్మ జ్యోతిరావు పూలే

సామాజిక విప్లవకారుడుమహాత్మ జ్యోతిరావు పూలే

## జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు కారంప్రశాంత్

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి....



నెల్లికుదురు ఏప్రిల్ 11 మేజర్ న్యూస్(సూర్య) సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అనిజాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులుకారం ప్రశాంత్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లోజ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలకు జాతీయ మాల మహానాడు కార్యదర్శిఅశోధా భాస్కర్ ఆయన చిత్రపటానికిపూలమాలలువేసినివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూదేశం గర్వించే మహనీయుడు,సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అనిఅన్నారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి,మాజీ ఎంపిటిసి పులి రామచంద్రు,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులుసార్ల యాకయ్య,మండల సర్పంచుల ఫోరంమాజీఅధ్యక్షులు భీముడు నాయక్,మాల మహానాడుజిల్లా ఉపాధ్యక్షులుసంద అనిల్, మండల ప్రధాన కార్యదర్శిమద్దెల రమేష్,అద్దంకి యువసేన మండల అధ్యక్షులుబాణాల సంజీవ, నెల్లికుదురు గ్రామ అధ్యక్షులుబూర్గుల రజని కుమార్,శ్రీరామగిరి గ్రామఅధ్యక్షులు ఆరే ఐలయ్య, మద్దెల మోష,గాజుల ఉప్పలయ్య,జంజీరాల రమేష్,కమటం వెంకన్న,బేతమల్ల రామలింగం,ఎడ్ల వెంకటయ్య,ఉబ్బనీ మైబు,బొడ్డు విజయ్,గార ఆమిన్,దళిత బహుజన నాయకులు తదితరులు ఉన్నారు.

# బిర్యాని సెంటర్ ను ప్రారంభించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి ఏప్రిల్ 11మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బానోతు మహేందర్ నాయక్ ఏర్పాటు చేసిన నూతన సెంట్రల్ బిర్యాని మండి బిర్యాని సెంటర్ ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు నంగునూరి రవీందర్,సీనియర్ జర్నలిస్ట్ చిట్యాల మధు, మామిండ్ల శోభన్ బాబు, లాకావత్ సురేష్ నాయక్, వెంకట్ నాయక్, పసుల వెంకటేష్ మరియు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నాడు నేడు రైతు ప్రభుత్వం కాంగ్రెస్సే





- గత పాలకులు క్వింటాలకు పది కేజీలు తరుగు పేరుతో దోచుకున్నారు

- కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు టోకెన్ నెంబర్లు ఎలా చేయాలి

- వర్ష సూచనలు ఉండటంతో అధికారుల అప్రమత్తంగా ఉండాలి

- రైతులు కొనుగోలు కేంద్రాలకు నిర్వహణ సహకరించాలి

- రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలి

- 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలోనే ఎన్నో సంస్కరణలు

- రైతులు ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో సుస్థిర పాలన

- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

మరిపెడ,ఏప్రిల్ 11,మేజర్ న్యూస్(సూర్య):కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యానికి సంబంధించి ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా ఇవ్వాలని,రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా కొనుగోలు కేంద్ర నిర్వాహకులు,అధికారులు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు.శుక్రవారం ఆయన మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ గణపతి ధాన్యం కొనుగోలు కేంద్రం,రాంపురం గ్రామంలోని జీవన జ్యోతి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు గ్రామాల రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు భరోసా రైతు రుణమాఫీ సన్నాలకు బోనస్ రూపేనా సుమారు రూ.4కోట్ల వరకు లబ్ధి చేకూరిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నటికీ రైతుల పక్షపాతి అని,గత ప్రభుత్వంలో మాదిరి దళారులంతా కొన్నాక కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం కాంగ్రెస్ నైజం కాదని,రైతు వరి కోతలు మొదలుపెట్టిన నాటి నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రంలో చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు పది రోజుల్లోపే వారి ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా గత పాలకులు క్వింటాలకు పది కేజీలు తరుగు తీసి రైతులను దోచుకున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాలు,మట్టి పెళ్లలు తూర్పార పట్టి నాణ్యమైన ధాన్యాన్ని ప్రభుత్వం తీసుకొని అంతే చిత్తశుద్ధితో రైతులకు బోనస్తోపాటుగా సకాలంలో నగదు చెల్లిస్తుందన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో రైస్ మిల్లర్లు మాత్రమే బాగుపడ్డారని,రైతులు మోసపోయారని ఆక్షేపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన, ప్రజాహిత సంక్షేమాలు, అభివృద్ధి సమపాళ్లలో అందిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు.రాష్ట్ర ఆదాయం తక్కువ ఉన్నప్పటికీ ప్రజలపై భారం మోపకూడదన్న ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క ధరా పెంచకుండా ప్రజలకు సంక్షేమాలు అందిస్తున్నారు అన్నారు.పేద బడుగు బలహీన వర్గాలకు పరోక్షంగా ఏడాది కాలంలోనే ఎంతో మేలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రామీణ స్థాయిలో బలోపేతం చేసే బాధ్యత ప్రజలే తీసుకోవాలన్నారు.నిరుద్యోగులను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించేందుకు రాజీవ్ యువ వికాస్ పేరుతో అర్హులైన యువతకు 50 వేల నుంచి 4 లక్షల వరకు చేయూతని అందించి వ్యాపార రంగంలో రాణించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. అంతేకాకుండా మహిళలకు వడ్డీ లేని రుణాలు,బ్యాంకు లింకేజీ రుణాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని,వర్షాలు పడే సూచనలు ఉన్నందున టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకొవాలని సూచించారు.మాయిశ్చర్ అయిన వెంటనే కాంటాలు వేయాలని,రవాణాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,రామసహాయం జైపాల్ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి, కోట వెంకట రెడ్డి, గండి వీరభద్రం,గండి రమేష్, ఎల్లంపేట,రాంపురం సిఎలు గండి రజిత శ్యాం,రాంపెల్లి వెంకన్న,సంఘం సభ్యులు ధనమ్మ,స్వప్న, కవిత,స్వరూప,గండి మంజుల,సైదులు, వెంకటమ్మ,ఈర్ల భాగ్యమ్మ, రామాపురం సంఘం అధ్యక్షురాలు పసుపులేటి శోభా యాదగిరి,కార్యదర్శి అలువాల ముత్తమ్మ, సహాయ కార్యదర్శి జ్యోతి సంజీవరెడ్డి,సుధగాని నీలమ్మ శీను,కంసాని లలితా వెంకట రెడ్డి,పట్ల బలమని,ఏవో వీరసింగ్,ఏపీఎం రాములు, ఏఈవో సాయిస్మృతి,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జాగటి శ్రీనుపాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



భీమదేవరపల్లి, ఏప్రిల్ 11(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో భరతమాత మండల సమాఖ్య ఆధ్వర్యంలో మండలంలోని కొత్తకొండ, వంగర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం దేవానంద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పండించిన ధాన్యమును కొనుగోలు సెంటర్లకు తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని తెలిపారు. ప్రైవేట్ దళారులను నమ్మి మోసపోవదని సూచించారు. వరి (గ్రేడ్-ఏ) కి క్వింటాలు రూ.2320, వరి (సాధారణ రకం) క్వింటాలుకు రూ.2300, కనీస మద్దతు ధర తో పాటు సన్నాలకు రూ.500 బోనస్ ను ప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ సుమలత, కమ్యూనిటీ కోఆర్డినేటర్ సదానందం, వివో అధ్యక్షురాలు తిరుపతమ్మ, స్వరూప, సోనీ, తార, బుజ్జి, రైతులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చేయూత



భీమదేవరపల్లి, ఏప్రిల్ 11(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో గత కొంతకాలంగా నిరుపేద కుటుంబాలకు పెద్ది వసంత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ మండలంలోని బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన మండల రాజమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి శుక్రవారం 50 కిలోల బియ్యాన్ని అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మండల వ్యాప్తంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న వెంకటనారాయణను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఇందులో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లి సుమన్, నాయకులు గోనెల సంపత్, జక్కా రాజు, గోవిందరావు, పోల్సాని గోపాలరావు, కొత్తగట్టు అంజయ్య తదితరులు ఉన్నారు.

## రుద్ర సేవా సమితి ఆధ్వర్యంలో బయ్యారం మండలంలో సేవ కార్యక్రమాలు.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఏప్రిల్ 11.బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామ పంచాయతీ జనార్ధనపురం గ్రామానికి చెందిన రుద్ర సేవా సమితి, రుద్ర ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు బయ్యారం మండలంలో విస్తరిస్తున్నారు. ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతు జంపాల పిచ్చయ్య (85) మృతి చెందారు.వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ,రుద్ర సేవా సమితి,రుద్ర ఫ్రెండ్స్ యూత్ తరుపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 50 కేజీల బియ్యం ఆ కుంటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎమ్ఆర్ఎఫ్ చెక్కుల పంపిన చేసిన కాంగ్రెస్ నాయకులు.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఏప్రిల్ 11.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం సింగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు 2 లక్షల 45 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో చెక్కులు అందుకున్న లబ్ధిదారులు చాట్ల స్వరూప రాణి కి 30 వేలు,బానోత్ సువాలికి 20వేలు, చుంచు సరస్వతి 24వేలు,బానోత్ వల్య 51వేలు, కొండపల్లి రాజు 60వేలు,వడ్లమూడి మహేష్ 60వేలు అందించారు..ఈ కార్యక్రమంలో సింగారం గ్రామ యువ నాయకుడు సపవత్ రాందాస్ నాయక్, గ్రామ అధ్యక్షుడు గంగావత్ రవి నాయక్, మాజీ ఎంపిటిసి గంగావత్ గోపాల్ నాయక్,చాట్లా వెంకన్న,చెరుకుపల్లి రవి,భానోత్ చంద్రు,బాధవత్ లాల్య,గంగావత్ భీముడు, కొత్తపల్లి సీతారాములు,గంగావత్ రాంకీ, గుగులోత్ మహేష్, గుగులోత్ వీరన్న,బాధవత్ గణేష్,చుంచు రాంబాబు, జినుగు వెంకన్న,కొండ్ర వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన తోటి మిత్రులు



పాలకుర్తి ఏప్రిల్ 11మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం వావిలాల గ్రామంలో ప్రమాదవశాత్తు ఈనెల 1వ తేదీన దొంగరి అశోక్ కుమార్ చనిపోగా పాలకుర్తి ప్రగతి స్కూల్ 1998 -99 పదవ తరగతి తోటి మిత్రులు కలిసి దొంగరి అశోక్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆయన కుటుంబానికి 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గణేష్, చారగొండ్ల శివ,దొంగరి మహేందర్ మరియు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి

### - బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య



మరిపెడ,ఏప్రిల్ 11,మేజర్ న్యూస్(సూర్య):మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో సామాజిక ఉద్యమాలను ముందుకు తీసుకొని పోవాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. జ్యోతిరావు 199వ. జయంతిని పురస్కరించుకుని సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ అంటరానితనం,కుల నిర్మూలతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సత్యశోదక్ సమాజ్ ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన యోదుడన్నారు. పూలే తన భార్యతో కలిసి స్త్రీ విద్య,హక్కులకై పోరాడుతూ నిమ్నకులాలకు అక్షర జ్ఞానం పంచాడన్నాడు. నాటి సామాజిక పర దృష్ట్యా కొందరివద్దే బందీ అయిన చదువుల తల్లిని అట్టడుగువర్గాల అందివ్వాలని పాఠశాలలు ఏర్పాటు చేశాడని తెలిపారు. 1827లో ఇదేరోజున జన్మించిన పూలే భౌతికంగా మనమధ్య లేకపోయినా సమాజానికి వారుచేసిన నిస్వార్థ సేవలు మన భవిష్యత్తుకు బంగారు బాట వేసాయన్నారు. చదువుతోనే మనిషి అభివృద్ధి అవుతాడని నమ్మిన ఆయన అందరికీ చదువును నేర్పాలని కృషి చేశాడని అన్నారు. పూలే ఆశయాలకనుగుణంగా దేశంలో పుట్టిన ప్రతిబిడ్డా చదువుకోవాలని అందుకు ప్రభుత్వాలు కృషిచేయాలని సూచించారు. పూలే ఆశయ సాధన కోసం రాబోయే రోజుల్లో విద్యార్థి యువకులు మేధావులు పనిచేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కే. లింగన్న,వై. రాము బి. చిరంజీవి,రమణ, సుశీల,సాయిలు తదితరులు పాల్గొన్నారు

## మహోన్నతమైన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే

### ఘనంగా పూలే 198వ జయంతి వేడుకలు



భీమదేవరపల్లి, ఏప్రిల్ 11(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం వద్ద మహనీయుల జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జయంతోత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే ఎన్నో సంఘ సంస్కరణలను ఆవిష్కరించారని పేర్కొన్నారు. దేశంలో అణచివేతకు గురవుతున్న మహిళలోకానికి అక్షర లోకాన్ని చూపించి మహిళా జ్యోతులుగా తీర్చిదిద్దిన మహోన్నతమైన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన, రాజకీయ, అంబేద్కర్, ప్రజా సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి ఆద్వర్యంలో గావ్ చలో...ఘర్ చలో అభియాన్..



కేసముద్రం, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ (సూర్య): గావ్ చలో (పల్లెకి పోదాం ) హఘోర్ చలో (ఇంటికి వెళ్లుదాం) అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేసముద్రం మండలం బిజెపి అద్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆద్వర్యంలో శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పకోడియం రామచంద్రయ్య మాట్లాడుతూ రానున్న స్ధానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బూత్ స్థాయి నుంచి పటిష్టం చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భముగ మహమూద్ పట్నంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోని చేతివృత్తులవారి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన లబ్ధిదారులు కాసోజు గణేష్ , చిలువేరు సాయి కుమార్, వర్ధమాను కిరణ్ ఇళ్లను సందర్శించి లబ్ధిదారులతో ముచ్చటించి వారి అనుభవాలను తెలుసుకున్నారు. కాలనీ తండా లోని నూనవత్ బిక్ష కు చెందిన తడిసిన మొక్కజొన్న కల్లం వద్ద వారిని ఓదార్చారు. కేసముద్రం గ్రామ రైతులు మాసాడి కొమ్మాలు, పోలేపల్లి దేవి రెడ్డి, కోమండ్ల వెంకట్ రెడ్డి, లెక్కల చంద్రారెడ్డి, పొదిల వెంకట్ రెడ్డి లను కలసి ప్రధాని మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమల గురించి చర్చించారు. గ్రామం లోని రేషన్ షాపు సందర్శించి 2014 నుండి నేటి వరకు దాదాపుగా 11 సంవత్సరాల కాలం వరకు దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న ప్రజలందరికీ దేశవ్యాప్తంగా ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్న ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పొదిల నరసింహారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్, గాంధీ వెంకట్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి, బొల్లోజు వీరన్న, పోలేపల్లి సంపత్ రెడ్డి, పల్సర్ రవీందర్ గౌడ్, బెజ్జం సురేష్, బేతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు చేయూతనివ్వాలి




### - పూర్వ విద్యార్థులు పాఠశాలలకు అభివృద్ధికి ముందుకు రావాలి
### - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్
### - వియ్ ఆర్ విత్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు,వాటర్ బాటిల్స్ పంపిణి

మరిపెడ,ఏప్రిల్ 11,మేజర్ న్యూస్(సూర్య):గత పదేళ్లు విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మించి పేదల విద్యకు పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని సీతారంపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వియ్ ఆర్ విత్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొమ్మిదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, వాటర్ బాటిల్స్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని, ప్రభుత్వ బడుల్లో చదివి ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులు పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని కోరారు. పాఠశాలలో టాయిలెట్స్ సరిపోవటం లేదని తెలిసిందని వచ్చే బడి బాట కార్యక్రమం వరకు వాటిని నిర్మిస్తామన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ వారు స్పందించి బాలుర టాయిలెట్స్ నిర్మాణంలో తాము సహరిస్తామనటంతో వారిని అభినందించారు. పాఠశాలకు నూతన పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, అఫ్జల్,రాజేశ్, కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పేదబోయిన ఐలయ్య, జర్పుల విజయ్,వియ్ ఆర్ విత్ యూ ఫౌండేషన్ నిర్వాహకులు, సీతారాంపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు లింగాల మహేష్, సందీప్, తదితరులు పాల్గొన్నరు.

## ప్రయివేట్ ఛానల్ పై పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ నాయకులు



పాలకుర్తి ఏప్రిల్ 11మేజర్ న్యూస్ (సూర్య) అసత్య ప్రచారాలను ప్రచారం చేసిన ఓ ప్రయివేట్ చానల్ పై చట్టపరమైన ఛర్యలు తీసుకోవాలని ఆ ఛానల్ ద్వారా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పై మరియు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ హనుమాండ్ల ఝన్సీ రెడ్డి పై తప్పుడు ప్రచారాలు చేస్తు పాలకుర్తి ప్రజలను కాంగ్రెస్ పార్టీ నాయకులను అయోమయాలకు గురిచేస్తూ సమాజంలో తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్న సదరు ఛానల్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాస్ హరీష్ కోరారు. పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పాలకుర్తి పోలీస్ స్టేషన్లో ఎస్సై దూలం పవన్ కుమార్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ఆ కుటుంబంలో లేని కలహాలను సృష్టిస్తూ అసత్య ప్రచారాలను ప్రచారం చేస్తున్న ఆప్రయివేట్ ఛానల్ పై ఛానల్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కమ్మగాని మహేష్ మండల యువజన నాయకులు బత్తిని అశోక్,కామారపు సునీల్,కమ్మగాని శ్రవణ్, గడ్డం బాబు,మహేందర్,గాదపాక శ్రీధర్, అనిల్,ఎండీ గౌస్,గాయల సాయికుమార్, ముకేష్ గౌడ్, శేకర్,జంపాల కృష్ణ,యశ్వంత్, శివ, ఈర్ల శ్రీకాంత్,కుమార్ మరియు వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన తోటి మిత్రులు



పాలకుర్తి ఏప్రిల్ 11మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం వావిలాల గ్రామంలో ప్రమాదవశాత్తు ఈనెల 1వ తేదీన దొంగరి అశోక్ కుమార్ చనిపోగా పాలకుర్తి ప్రగతి స్కూల్ 1998 -99 పదవ తరగతి తోటి మిత్రులు కలిసి దొంగరి అశోక్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆయన కుటుంబానికి 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గణేష్, చారగొండ్ల శివ,దొంగరి మహేందర్ మరియు పాల్గొన్నారు.

## నేడు పాలకుర్తి మండల కేంద్రం లో విద్యుత్ అంతరాయం

పాలకుర్తి ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో వేసవి కాలంలో అధికలోడు నివారణ ,ట్రాన్స్ఫార్మర్స్ ఏ బి స్విచ్ మరమ్మతు, రెండవ శనివారం సబ్ స్టేషన్ 11 కె.వి లైన్ లో మెయింటెనెన్స్ కొరకు శనివారం రోజున ఉదయం 08: 30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగునని విద్యుత్ శాఖ పాలకుర్తి మండల ఏ. ఈ అవిరినేని రణదీర్ తెలిపారు.

### అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం



భీమదేవరపల్లి, ఏప్రిల్ 11(మేజర్ న్యూస్ సూర్య)హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో సోమవారం నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలని శుక్రవారం మహనీయుల జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆహ్వాన పత్రిక అందజేశారు. భీమదేవరపల్లి మండలంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు ఉత్సవాల్లో పాల్గొనాలని మంత్రి పొన్నం ను కోరినట్లు వారు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మహనీయుల జయంతోత్సవాల కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు, మండల ఇంచార్జ్ సతీష్, కాంగ్రెస్ నాయకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి, నాయకులు బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, ఆదరి రవీందర్, గజ్జల సురేష్, పోగుల శ్రీకాంత్, నారగోని నరేందర్, మీస మహేష్ తదితరులు ఉన్నారు.

### నేడు విద్యుత్ నిలిపివేత, వినియోగదారులు సహకరించాలి

### - దంతాలపల్లి విద్యుత్ శాఖఏ ఈ మంగళపల్లి ప్రవీణ్

దంతాలపల్లి ఏప్రిల్ 11,( సూర్య న్యూస్)ప్రతినెల ప్రతినెల రెండవ శనివారం నెలవారి మెయింటెనెన్స్ లో భాగంగా దంతాల పెల్లి పెద్ద ముప్పారం సబ్ష్టేషన్లో ఉండబడిన గ్రామాలకు ఉదయం ఎనిమిది గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ మండల అధికారి మంగళపల్లి ప్రవీణ్ తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలియజేశారు

## గులాబీ పండుగ గుబాలించాలి,





### ప్రతి కార్యకర్త నేను సైతం అంటూ రజతోత్సవ సభకు కదం తొక్కాలి,
### కాంగ్రెస్ అరాచకాలను ఎండగడదాం,
### కెసిఆర్ కు అండగా నిలబడదాం,
### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,

పెద్దవంగర, ఏప్రిల్ 11 (సూర్య న్యూస్)ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ గులాబీ పండుగ గుబళించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం పెద్దవంగర మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త నేను సైతం అంటూ రజతోత్సవ సభకు తరలిరావాలని, కాంగ్రెస్ అరాచకాలను ఎండగడదాం కేసిఆర్ కు అండగా నిలబడదామని పిలుపునిచ్చారు. ఈ మహోత్తరమైన సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మన పార్టీ బలోపేతం కోసం మనం పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదని, మనం చేసిన పనులే మనకు శ్రీరామ రక్ష అని అన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకాని కానీ హామీలను ఇచ్చి గద్దెనెక్కి బాధ్యతను మరిచి అరచేతిలో వైకుంఠం ప్రజలకు చూపిస్తున్నారని ఎద్దేవ చేశారు. రైతును రాజు చేసిందే కేసీఆర్ అని, మాయ మాటలు, మోసపూరిత ప్రకటనలతో రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో గొప్ప నాయకులు ఇద్దరు మాత్రమేనని, అందులో ఎన్టీఆర్ ప్రజల సంక్షేమం కోసం పథకాలు పెడితే, నాడు కెసిఆర్ అంతకంటే మించి పథకాలతో రైతు పక్షపాతిగా నిలిచారని వీరిద్దరే రాష్ట్రంలో గొప్ప నాయకులుగా మిగిలిన చరిత్ర ఉన్నదని కొనియాడారు. పాలకుర్తి నియోజకవర్గంలో డబ్బులు మంజూరు అయిన పనులు కూడా ముందుకు సాగడం లేదని, దీనిపై గ్రామాలలో ప్రజలు చర్చ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, గ్రామపంచాయతీలలో సర్పంచులు లేక అభివృద్ధికి నోచుకోక ఆమడ దూరంలో ఉన్నాయని ఎద్దేవా చేశారు. కెసిఆర్ మాత్రం తండాలను కూడా గ్రామపంచాయతీలుగా చేసి అభివృద్ధి దశలో తీసుకువెళ్లిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ఎప్పుడు ఎలక్షన్లు వచ్చిన 100 సీట్లు వస్తాయని, కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ఖాయమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పార్టీలో కష్టపడే వారికి మాత్రమే తగిన గుర్తింపు ఉంటుందని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బీఅర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి.





### మాజీ మంత్రి సత్యవతి రాథోడ్..
### ఎల్కతుర్తి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ...

కేసముద్రం, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ (సూర్య):ఈ నెల 27 న ఎల్కతుర్తి లో జరుగు బీఅర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన బీఅర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ..రైతు రుణ మాఫీ 2 లక్షలు చేస్తామని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన పలు హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని అన్నారు. అనంతరం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, స్థానిక నాయకులతో కలిసి ఎల్కతుర్తి మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. కేసముద్రం పాత మండలం నుండి రెండువేల మందికి ఒక్కరు తగ్గకుండా మహాసభకు తరలి రావాలని పిలుపునిచ్చారు.10 లక్షల మందితో ఎల్కతుర్తి లో మహాసభ జరగనుందని, దానిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మాజీ ఎంఎల్ఏ శంకర్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్, మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, నాయకులు మోడెం రవీందర్ గౌడ్, జాటోత్ హరీష్ నాయక్, నీలం దుర్గేశ్, నల్ల కిరణ్ కుమార్,సట్ల వెంకన్న, మండల యూత్ ప్రెసిడెంట్ తొనుపునూరి సాయికృష్ణ, సోషల్ మీడియా ఇన్చార్జి వాంకుడోత్ తరుణ్ తోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.